

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 345 • పేజీలు : 12 • శుక్రవారం 6 సెప్టెంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## తప్పు చేయకుంటే క్షమాపణలు ఎందుకు..

- శివాజీ విగ్రహం కూలిపోవడంపై రాహుల్ కీలక వ్యాఖ్యలు



దిల్లీ,సెప్టెంబరు 5 : మహారాష్ట్రలోని సింధు దుర్గ్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కూలిన ఘటనపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. ప్రధా ని నరేంద్ర మోదీపై విరుచుకుపడ్డారు. శివాజీ విగ్రహం కూలిపోవడం మరాఠా దిగ్గజానికి అవమా నకరమని అన్నారు. ఆగస్టు మిగతా 7లో

## మద్యం కుంభకోణం కేసు..

- కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



దిల్లీ,సెప్టెంబరు 5 : మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఇంకా ఊరట లభిం చలేదు. ఈ వ్యవహారానికి సంబంధించిన సీబీఐ కేసులో ఆయన దాఖలు మిగతా 7లో

## ఉక్రెయిన్‌తో రష్యా శాంతి చర్చలు..

- భారత్, చైనా, బ్రెజిల్ మధ్యవర్తులుగా ఉండొచ్చన్న పుతిన్



ఉక్రెయిన్, సెప్టెంబరు 5 : ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం మూడో సంవత్సరానికి చేరు కుం ది. ఈ యుద్ధంలో కొన్ని దేశాలు ఉక్రెయి న్‌కి, మరికొన్ని రష్యాకి పరోక్షంగా మద్దతు తెలిపా యి. భారతదేశం వంటివి రెండు దేశాలు యుద్ధం ఆపాలని, చర్చలతోనే పరిష్కారం లభిస్తుందని సూచించాయి. త్వరలో మిగతా 7లో

- ◆ మరోమారు రంగంలోకి దిగిన బాబు
- ◆ ఏలూరు, బుడమేరు కాల్వలు పరిశీలన
- ◆ ప్రమాదకరంగా కొల్లేరు ప్రవాహం..
- ◆ ఏలూరు-కైకలూరు రహదారిపైకి వరద నీరు
- ◆ భారీ వర్షాలు, వరదలతో దారుణంగా ఏపి పరిస్థితి
- ◆ పడవలు, హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో కాలనీల్లో బాధితులకు భోజనం సరఫరా
- ◆ వివిధ రకాలుగా వరద బాధితులు ఆహారం, మంచి నీరు, మందులు ఇచ్చే ప్రయత్నం
- ◆ దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్న సీఎం
- ◆ అక్కడి నుండి మరో ప్రాంతానికి పరిశీలనకు వెళ్లిన సీఎం





# బుడమేరు ముంపును పరిశీలించిన చంద్రబాబు



బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాల్లో జరుగుతున్న పనులపై అధికారులతో చర్చించిన సీఎం

"ఏలూరు జిల్లాలో కొల్లేరు సరస్సు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. చిన్నఎడ్లగాడి, పెదఎడ్లగాడి పరిసర ప్రాంతాలతో పాటు ఏలూరు-కైకలూరు రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వరద ఉధృతి దృష్ట్యా అధికారులు లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు"

విజయవాడ,సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక): నగరం లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్ర బాబు మరోసారి పర్యటిం చారు. ఎనికేపాడు వద్ద ఏలూరు కాల్వ, బుడమేరు ముంపు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బల్లకట్టుపై బుడమేరు దాటి ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో పనులపై అధికారులతో ఆయన చర్చించారు. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాగా... భారీ వర్షాలు, వరదలతో ఏపీలో పరిస్థితి దారు ణంగా ఉంది. విజయవాడలో అనేక ప్రాంతాలు వరద ముంపునకు మిగతా 7లో

# చంద్రబాబుకు తప్పిన ప్రమాదం

- ◆ మధురానగర్ రైల్వే ట్రాక్‌పై చంద్రబాబు..
- ◆ అదే సమయంలో ట్రాక్ పైకి వచ్చిన ట్రైన్..
- ◆ వెంటనే అప్రమత్తమైన సీఎం సెక్యూరిటీ సిబ్బంది
- ◆ బాబుకు మూడు అడుగుల దూరంలో నిలిచిన రైలు





విజయవాడ,సెప్టెంబరు 5 (ఆంధ్రప్రత్రిక): వరద సహాయక చర్యలను పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పెను ముప్పు తప్పింది. విజయవాడ పరిధిలోని మధురానగర్‌లో వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. వరదను పరిశీలిం చేందుకు రైలు వంతెన పైకి సీఎం వెళ్లారు. బ్రిడ్జిపై నడిచి బుడమేరు ఉధృతిని చంద్రబాబు పరిశీలించారు. రైలు మిగతా 7లో

# బుడమేరు గండ్లను పరిశీలించిన కేంద్రమంత్రి

- వరద ముంపు ప్రాంతాలను ఆదుకోవాలని లోకేశ్ వినతి
- వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లు పరిశీలన
- బోట్‌లో వెళ్లి పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



అమరావతి,సెప్టెంబరు 5 (ఆంధ్రప్రత్రిక): విజయవాడలో వరద ముంపుతో నష్టపో యిన ప్రాంతాలను కేంద్ర మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ పరిశీలించారు. ఏరి యల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్ మెంట్ ఏరియాలను పరిశీలించారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో మిగతా 7లో

# ముమ్మరంగా సహాయక చర్యలు

- ముంపు నుంచి బయటపడుతున్న కాలనీలు
- బురదను తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది



విజయవాడ, సెప్టెంబరు 5 (ఆంధ్రప్రత్రిక): నగ రంలోని పలు కాలనీలు వరద ముంపు నుంచి బయటకొస్తున్నాయి. అగ్నిమాపక, మిగతా 7లో

# చంద్రబాబు పనితీరు ఆదర్శం..



అమరావతి,సెప్టెంబరు 5 (ఆంధ్రప్రత్రిక): ఏపీ ప్రస్తుత మున్న విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని మరీ శ్రమించారు. ప్రజలను కష్టం మిగతా 7లో

- ◆ ప్రజలను కష్టం నుంచి గట్టెక్కించేందుకు నిర్విరామ కృషి..
- ◆ పాలనలో అవిశ్రాంత కృషి నిజంగా స్ఫూర్తిదాయకం..
- ◆ ఈ సంక్షోభం నుంచి మనం త్వరలోనే బయటపడతాం..
- ◆ ప్రశంసల్లో ముంచెత్తిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

# సిక్కింలో రోడ్డు ప్రమాదం



- ◆ అదుపుతప్పి లోయలో పడిన వాహనం..
- ◆ నలుగురు ఆర్మీ సిబ్బంది మృతి..
- ◆ మృతి చెందిన వారంతా పశ్చిమ బెంగాల్‌లోని బినాగురికి చెందినవారే..

7 లో

# సత్యవేడు ఎమ్మెల్యేకు షాక్..

- ◆ సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే కోనేటి వీడియో వైరల్..
- ◆ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసిన ఓ మహిళ
- ◆ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన టిడిపి
- ◆ ప్రకటన విడుదల చేసిన టిడిపి హైకమాండ్

అమరావతి,సెప్టెంబరు 5 (ఆంధ్రప్రత్రిక): టీడీపీ మహిళా కార్యకర్తతో అసభ్యంగా ప్రవర్తించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి మిగతా 7లో

# వివరాలు సమర్పించేందుకు సమయం కావాలి

- ◆ నటి జెత్వానీ కేసులోని ఆధారాలు భద్రపరచండి
- ◆ ఇబ్రహీంపట్నం పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ..
- ◆ తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా
- ◆ సాక్ష్యాధారాలను తదుపరి విచారణ వరకు భద్రపరచండి



అమరావతి,సెప్టెంబరు 5 (ఆంధ్రప్రత్రిక): ముంబై నటి కాదంబరి జెత్వానీ చేసిన లైంగిక వేధింపుల కోసం ఇప్పటివరకు సేకరించిన సాక్ష్యాధారాలను తదుపరి విచారణ వరకు భద్రపరచాలని ఇబ్రహీం పట్నం పోలీసులను హైకోర్టు ఆదేశించింది. అలాగే, ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసింది. న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి మిగతా 7లో



# టిడిపి కార్యాలయంపై దాడి కేసు..

- ◆ మాజీ ఎంపి నందిగం సురేశ్ అరెస్ట్..
- ◆ హైదరాబాద్ నుంచి పారిపోయేందుకు సురేశ్ ప్రయత్నం..
- ◆ ముందుగా ఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లే అవకాశం

అమరావతి,సెప్టెంబరు 5 (ఆంధ్రప్రత్రిక): టీడీపీ కేంద్ర కార్యాలయంతో పాటు చంద్రబాబు నివా సంపై దాడి కేసులో నిందితుల కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు మిగతా 7లో

# నేటి నుంచి నిత్యావసరాలు పంపిణీ..



- ◆ వరద బాధితులకు ఆహార కిట్లు పంపిణీకి సిద్ధం
- ◆ మొదటి రోజు 50వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ
- ◆ రేషన్‌కార్డులు లేని వారికి ఆధార్‌కార్డు ద్వారా పంపిణీ
- ◆ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి,సెప్టెంబరు 5 (ఆంధ్రప్రత్రిక): వరద బాధితులకు శుక్రవారం నుంచి నిత్యావసరాల కిట్లు పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మొదటి రోజు 50వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# ప్రాణికోటి ప్రాణాలు

భస్మాసురుడు అనేవాడు అసలు చరిత్రలో ఉన్నాడో,లేడో అనే అంశం అలా ఉంచితే,వాడికి ప్రతినిధిగా మానవాళి సజీవంగా ఉంది.వాడి లక్షణాలను పుణికిపుచ్చుకొని, ప్రపంచాన్ని శాసించాలనుకుంటున్న మనిషి,తన మానసిక ప్రకృతికి తానే భస్మమైపోతున్నాడు.తనతోపాటు తన చుట్టూ ఉన్న ప్రకృతిని,కోట్ల జీవరాశులను భస్మం చేస్తున్నాడు.అందుకే, కంటికి కనిపించని కరోనా వంటి సూక్ష్మజీవులు,మంకీ పాక్స్ వంటివి పుట్టుకొస్తున్నాయి.మనిషి స్థాయి, భవిత ఏంటో తెలియజేస్తున్నాయి.. భూకంపాలు,సునామీలు, బీభత్సమైన తుపానులు,ప్రకృతి వైపరీత్యాలన్నింటికీ మానవ తప్పిదాలే మూలం.ఈ భూమిపై కోట్లాది జీవరాసులున్నాయి. అందులో మానవజాతి ఒకటి.మిగిలిన జీవులన్నీ తమపని తాము చేసుకుంటూ పోతున్నాయి.తమ బతుకులు తాము బతుకుతున్నాయి.కానీ,మనిషి ఒక్కడే వాటిని కుదురుగా ఉండనివ్వడంలేదు.తన అభివృద్ధి కోసం జీవరాశులను,ప్రకృతిని ధ్వంసం చేసుకుంటూ వెళ్తున్నాడు. తిరిగి ప్రకృతి కోపానికి తానే బలి అవుతున్నాడు.ఈ సమస్త సృష్టిలో జీవవైవిధ్యమే ఒక అందమైన అమరిక.కోట్ల జీవరాశుల్లోఏ ప్రయోజనం లేనిది ఒక్కటీ ఉండదు. గడ్డిపరక నుంచి గద్ద దాక, తూతువుపిట్ట నుంచి తుమ్మచెట్టుదాకా అన్నీ అవసరమైనవి.ప్రతిదానికి ఇంకోదానితో సంబంధం ఉంది. ఇవ్వన్నీ కలిసి,ఈ జీవవ్యవస్థ నడుస్తోంది.చెరువుల్లో ఉండే కీటకాలను తిని కప్పలు జీవిస్తాయి. ఆ కప్పలను తిని పాములు జీవిస్తాయి.ఆ పాములను తిని గద్దలు జీవిస్తాయి.గద్దలు చచ్చిపోయిన తర్వాత వాటిని క్రిములు తింటాయి.తిని వూరుకోవు.వాటిని భూమిలో కలిపేస్తాయి.అవి మొక్కలకు ఎరువుగా మారుతాయి.అవి మనిషిని,మనిషితో పాటు మిగిలిన జీవవ్యవస్థలను బతికిస్తాయి.ప్రతి జీవికి,ఇంకొక జీవితో ఇంత అవసరం, ఇంత అనుబంధం ఉంది.ఇదంతా ఒక గొలుసుకట్టు విధానం.ఈ జీవవైవిధ్యంలో ఉన్న సత్యాన్ని, అవసరాన్ని,అనుబంధాన్ని మనిషి మెల్లగా మరిచిపోతూ ఈ బంధాలను తెంచేస్తున్నాడు.ఈ కోట్ల జీవరాశుల్లో ఒక్క ప్రాణి నశించినా,దాని ప్రభావం మిగిలినవాటిపై ఉంటుంది. వీటన్నింటిలో మనిషి జోక్యం ఎక్కువై పోతోంది.వీటి వినాశనానికి కారణమవుతున్నాడు.ప్రస్తుతం, ప్రతి ఏటా సుమారు 10,000 జీవరాశులు అంతరించి పోతున్నాయి.ఏ ఒక్క జీవి అంతరించినా,అది మానవ మనుగడకు ప్రశ్నగా మిగులుతోంది.జీవవైవిధ్యాన్ని క్షీణం చేస్తున్న సంధియుగంలో మనం ఉన్నాం.వీటన్నింటికీ కారణం మనిషిలో పెరిగిపోతున్న మితిమీరిన స్వార్థం.లక్షల సంవత్సరాల మనిషి మనుగడలో జీవనశైలి మారుతూ వస్తోంది.అనాగరికత నుంచి నవీన నాగరికత వైపు మనిషి పయనించాడు. ఆకులు అలములు తింటూ, చెట్టు బెరడ్లు కట్టుకొని, రాళ్లు కొట్టుకుంటూ, నిప్పును సృష్టించుకుంటూ జీవించిన దశ నుంచి అంతరిక్షంలో అడుగుపెట్టే వరకూ ఎదిగాడు.అంతటితో ఆగడం లేదు. అక్కడ కూడా మేడలు, మిద్దెలు కట్టాలనుకుంటున్నాడు.నేలవిడిచి సాముచేస్తున్నాడు. ఈ క్రమంలో,ఈ పరిణామంలో ఆధునిక జీవనశైలిలోకి వచ్చాడు.పరిశ్రమలు పేరుతో పర్యావరణ కాలుష్యం సృష్టించుకున్నాడు.దీంతో భూగోళం మొత్తం వేడెక్కిపోయింది. ఋతువులు మారిపోతున్నాయి. జీవవైవిధ్యం మొత్తం దెబ్బతింటోంది.మహాజీవ వైవిధ్యాలున్న ప్రాంతాల్లో భారతదేశం ప్రధానమైన దేశం. సుమారు 45వేల వృక్ష జాతులు, 77వేల జంతుజాతులు ఒకప్పుడు ఉండేవి.వీటిల్లో పదిశాతం పైగా ప్రమాదంలో పడ్డాయి. అడవులు దాదాపు యాభైశాతం అంతరించిపోయాయి.నీటి వనరులు డెబ్భై శాతం కోల్పోయాం.పచ్చికబైళ్ళు రూపుమాసిపోయాయి.వేట పేరుతో వన్యప్రాణులను చంపేస్తున్నాం. సముద్రతీరాలన్నీ అతలాకుతలం అయిపోయాయి.పిచ్చుకలు, కాకులు,రాబందులు, ఖడ్గమృగాల వంటి అరుదైన జాతుల మనుగడ ప్రమాదంలో ఉంది.ఇవ్వన్నీ జీవవైవిధ్యానికి గొడ్డలిపెట్టులు.ఆరోగ్యానికి పునాదుల్లో ఒకటైన ఆహారం కాలుష్య కాసారమయ్యింది. ప్రకృతివ్యవసాయం నుంచి రసాయానికి వ్యవసాయంలోకి వచ్చాం.ఈ విధానంలో చేస్తున్న ఆహార ఉత్పత్తిలో మనిషికి శక్తి చేరడం లేదు.నిస్సత్తువ, నిస్సారంలోకి వెళ్తున్నాడు. "కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు", అని శ్రీశ్రీ అన్నట్లు,చిన్న వయస్సులోనే మనిషి వృద్ధుడవుతున్నాడు.రసాయన మందులతో ఉత్పత్తి చేసిన ఆహారం తింటూ, అనారోగ్యం పాలై, తాను కూడా మందులతోనే బతుకు సాగిస్తున్నాడు. ఒక్కమాటలో చెప్పాలంటే, ప్రకృతికి దూరమై, మందులకు దగ్గరయ్యాడు. మొన్నమొన్నటి వరకూ ప్రకృతిహితుడుగా ఉండే భారతీయుడు కూడా ప్రకృతిహతుడుగా మారిపోయాడు. జీవవైవిధ్య సంరక్షణ అంశంగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ సదస్సులు జరుగుతూనే ఉన్నాయి.కానీ,ఆచరణలో వేడి పుంజు కోవడం లేదు.పర్యావరణ విధ్వంసం–జీవవైవిధ్యంలో ఎదుర్కొంటున్న సవాళ్లు చర్చనీయాంశాలుగానే మిగిలిపోతున్నాయి.కాలుష్యం, వాతావరణ మార్పులు, ఆవాసాల నష్టం మొదలైన అంశాలు ఇప్పటికే ముసాయిదా ప్రతిపాదనలో చేర్చారు.మానవజీవన పరిణామ క్రమంలో, ప్రగతి మాటున మహానగరాలు, నగరాలు,పట్టణాలు పూర్తిగా జీవవ్యతిరేక వాతావరణంలోకి వెళ్లిపోయాయి. ఆదివాసులు జీవించే కొండలు,కోనల్లోనే జీవవైవిధ్యం ఇంకా పదిలంగా ఉంది. కనీసం, వాటినైనా పచ్చగా కాపాడుకుందాం. మిగిలిన దేశాలతో పోలిస్తే, భారతీయులు ప్రకృతిని ప్రేమిస్తారు. పూజిస్తారు. ఇంకా, ఇక్కడ జీవవైవిధ్యానికి అనువైన భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. జీవవైవిధ్య సంరక్షణకు అంతర్జాతీయంగా అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. చట్టాలు చేసుకున్నారు. కానీ,అవి ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో అమలయ్యే చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం. జీవవైవిధ్యాన్ని మనిషి ఎంత కాపాడుకుంటే? అంత మనుగడ సాగిస్తాడు. లేకపోతే, మిగిలిన జీవుల్లా, వాడూ ఏదో ఒకనాడు అంతరిస్తాడు. అశోకుడు చెట్లు నాటించెను. వృక్షో రక్షతి రక్షితః.. అనే వాక్యాలు కాగితాలకే పరిమితం చెయ్యకుండా, జీవితాలకూ అన్వయించుకుందాం. బతుకుదాం, బతికిద్దాం.

# ఉద్యాన పంటలకు భారీగా నష్టం

అధిక వర్షాలు, వరదలతో కృష్ణా జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ పంటలు నీటిలో మునిగే ఉన్నాయి. పంట ముంపుపై ప్రాథమిక నివేదికలు రూపొందించిన ఆయా శాఖలు తాజాగా నష్టం అంచనాలను రూపొందించేందుకు కసరత్తు మొదలెట్టాయి. ఈ కెవైసి ప్రామాణికంగా సాగే ఈ గణనలో అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులకు ఊరట ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. భూమి ఉన్న రైతులకన్నా..కౌలురైతులే అధికంగ ఆనస్టపోయారు. కౌలు చెల్లించి పంటలు చేపట్టిన వీరు నిండా మునిగారు. ఖరీఫ్ సీజన్‌లో వరి 85,032 ఎకరాలు, వేరుశనగ, పత్తి, చెరకు, మినుము 2745 ఎకరాల్లో, పసుపు, కంద, మునగ, బొప్పాయి, అరటి, తమలపాకు తదితర ఉద్యాన పంటలు 9250 ఎకరాల్లో ముంపుకు గురయినట్లు ప్రాథమిక అంచనా. జిల్లాలోని 75 శాతం విస్తీర్ణంలోని పంటలను రెండు లక్షల మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారు. ఈ సీజన్‌లో 70 వేల మందికి పంట సాగు ధ్రువీకరణ పత్రాలు (సిసిఆర్‌సి) ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నా ఇప్పటికి 56 వేల మందికి మాత్రమే అందాయి. పంట నష్టపరిహారం అందించే క్రమంలో ఇ–క్రాప్, ఇ–కెవైసిలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఇటీవల ఈ క్రాప్ పూర్తయింది. భూ యజమానుల పేరుతోనే పంట భూములకు ఇ–కెవైసి చేశారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో వాస్తవ సాగుదారులను గుర్తించి ఇ–కెవైసి చేస్తేనే కౌలు రైతులకు ఊరట కలుగుతుందని కౌలు రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఎక్కువగా ఉద్యానపంటలు సాగు చేశారు. మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల, పమిడిముక్కల, తోట్లవల్లూరు, కంకిపాడు తదితర మండలాల్లోని నదీ పరివాహక ప్రాంత భూములకు భూ యజమానులు ముందుగానే కౌలు వసూలు చేశారు. అనేక మంది కౌలు రైతులు ఎకరాకు రూ. 40 వేలు ముందుగానే చెల్లించారు. పసుపు, కంద, అరటి, బొప్పాయి, మునగ, వివిధ రకాల కూరగాయల పంటలు సాగు చేశారు. కంద సాగుకు ఎకరాకు రూ. రెండు లక్షలు, మునగ, బొప్పాయి పసుపుకు రూ. లక్ష వరకు వ్యయం అయ్యింది. వరద ముంపునకు గురవ్వడంతో పంట మొత్తం దెబ్బతింది. సొంత భూములున్న రైతులకన్నా కౌలు రైతులు రెట్టింపు నష్టపోయారు. ఈ భూములు సాగు చేసే కౌలు రైతుల్లో అత్యధికులకు సిసిఆర్‌సి కార్డు లేదు. దీంతో క్షేత్రస్థాయిలో కౌలు రైతులు నష్టపోయినా పరిహారం మాత్రం భూ యజమానికి వెళ్లే పరిస్థితి నెలకొంది.కౌలు రైతులను గుర్తించాలని వీరు కోరుతున్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. సిసిఆర్‌సి కార్డు లేదు. కౌలు రైతులను గుర్తించి పరిహారం ఇస్తేనే కొద్దిగా ఊరట దొరుకుతుంది. ఏడాది మార్కెట్‌లో ధర ఆశాజనకంగా ఉందని కొందరు వివిధ రకాల పంట సాగు చేశారు.

# మహిళాభివృద్ధే మానవాభివృద్ధి




మహిళలు ఆకాశంలో సగం దేశ జనాభాలో సగభాగమున్న మహిళలు పురుషులు సమానమేనని భారత రాజ్యాంగం చెబుతోంది .సమాన అవకాశాలు కల్పిస్తామని పాలకులు తరచూ చెప్తుంటారు కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరంనివేదికలో తేలింది.ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమానత్వం కోసం మహిళలు వందేల్లు నిరీక్షించాలని అంతే కాకుండా స్త్రీ పురుష అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది .2006 నుంచి పోలిస్తే ఈ ఏడాది స్త్రీ పురుషుల అసమానతలు పెరిగాయని ప్రపంచ ఆర్థిక ఫోరం తెలిపింది. .ప్రపంచ వ్యాప్తంగా 144 దేశాల్లోని విద్య' వైద్య 'రాజకీయ' ఆర్థిక విషయాల్లో మహిళల భాగస్వామ్యం అధ్యయనం చేసి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమగ్ర నివేదికను రూపొందించింది . మగవాళ్ళకు వున్న అవకాశాల్లో స్త్రీలకు కేవలం 68 శాతం మాత్రమే ఉన్నాయని నివేదిక తెలిపింది వివక్షత శ్రమ దోపిడీ లింగ అసమానత లు స్త్రీల పాలిట శాపమైంది స్త్రీలను కేవలం సెక్స్ సింబల్ గా చూసే వాతావరణం చోటు చేసుకోవడం .ఆందోళన కలిగిస్తోందని నివేదిక స్పష్టం చేసింది బడిలో చదువుకునే చోట పాఠ్యపుస్తకాలలో లింగ వివక్షత పై పాఠ్యాంశాలు చోటు చేసుకున్నాయని తెలిసింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు సమానంగా రావాలంటే మరో 83 ఏళ్లు పడుతుందని. 2016 అంచనా వేశారు . విద్య ఆరోగ్య విషయంలో మహిళల పరిస్థితి కొంత మెరుగ్గానే ఉంది కానీ ఆర్థిక రాజకీయ విషయాలు ఆశించినంతగా మెరుగుపడలేదు. ప్రపంచ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది అని తేలింది. ఉద్యోగ రంగములో సమానత్వం రావాలంటే మహిళలు 217 యేళ్లు ఎదిరిచూడాలని అప్పటి పరిస్థితులు స్త్రీ పురుష సమానత్వ సాధనలో కీలక పాత్ర పోషిస్థాయిని వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలిపింది. ప్రపంచ దేశాలలో స్త్రీపురుష మధ్య అసమానతలు వ్యత్యాసాలు ఫిన్లాండ్ ' ఐస్లాండ్ ' స్కాండినేవియా దేశాలు స్త్రీ పురుష సమానత్వంలో ముందున్నాయి.ఐస్లాండ్ లో స్త్రీ పురుష అసమానతలు 12 శాతం మాత్రమే వుంది. మొదటి 5 దేశాల్లో నార్వే ఫిన్లాండ్ స్వీడన్ నిలిచాయి. రువండాలో ప్రతి ఐదుగురు ఎంపి లలో ముగ్గురు మహిళలు వున్నారు. నికరాగువా స్లోవేనియా ఐర్లాండ్ నూజీలలాండ్ ఫిలిప్పీన్స్ మొదటి 10 రాంకుల్లో నిలిచాయి. మధ్య ప్రాచ్యం ఉత్తరాఫ్రికాలోని మహిళలు ఎక్కువ వివక్ష ఎదుర్కొంటున్నారు. సమానత్వ విషయములో యేమన్ చాలా వెనుకబడి వుంది .యెమెన్ లో 52 శాతం మాత్రమే స్త్రీ పురుషుల మధ్య సమానత్వం వుంది.భారత దేశములో లింగ పరమైన అసమానతలు దుర్విచక్షణ తీవ్ర స్థాయిలో కొనసాగుతుంది. 2023 సం' నాటి వరల్డ్ ఎకనామిక్ ఫోరం నివేదికలో లింగపరమైన అసమానతలో భారత్ వెనుకబడి ఉంది.2023సం" నాటి నివేదిక ప్రకారం 146 దేశాల్లో మన దేశం127 వ స్థానములో వుంది. శ్రీలంక ' మాల్దివ్ స్స 'ఘనా' మంగోలియా నేపాల్ దేశాలకంటే భారత్ వెనుకబడి ఉందని నివేదిక తెలిపింది. అమ్మాయిలు అబ్బాయిల తో సమానంగా అన్ని రంగాలలో దూసుకు పోతున్న పురుషులతో అనేక రంగాలలో దూసుకుపోతున్న లింగ పరమైన సమానత్వ కోసం మరింత కృషి జరుగాలని నివేదిక సూచించడం గమనార్హం.మహిళా సాధికారిత విద్యావకాశాలు అందిపుచు కోవడం దేశ అభివృద్ధికి దోహదపడే అంశమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఉద్ఘాటించారు. వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్ ప్రకారం దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో ప్రతి 11 మంది అమ్మాయిల్లో చదువుకున్నా వారు ఒకరు మాత్రమే ఉన్నారని తేలింది. నాడు9 శాతం వున్న స్త్రీల అక్షరాస్యత నేడు77 శాతానికి చేరింది. ఉన్నత విద్య సాంకేతిక విద్య వృత్తి విద్యల్లో వారి స్థాయి వారి అభివృద్ధిలో కీలక పాత్ర నిర్వహిస్తుంది.అఖిలభారత ఉన్నత విద్యా సర్వే2020బి2021 ప్రకారం దేశవ్యాప్తంగా కళాశాలల్లో యూనివర్సిటీలలో చేరే అమ్మాయిల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. 2019–2020 లో1.8 కోట్ల మంది విద్యార్థినులు ఉన్నత. విద్య కొరుసుల్లో.చేరగా 2020 2021 నాటికి.వారి సంఖ్య2.1 కోట్లకు పెరిగింది. అయినప్పటికీ దేశ వ్యాప్తంగా సాంకేతిక ఇంజనీరింగ్ కోర్సులో (30శాతం) మేనేజ్మెంట్ కోర్సుల్లో చేసే అమ్మాయిల సంఖ్య (40 శాతం) నమోదు అయినట్లు అఖిల భారత ఉన్నత విద్య సర్వే వెల్లడించింది. 21 వ శతాబ్దములో శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు దేశాభివృద్ధికి సారథ్యం ఎలా వహిస్తారు సంశయంగా వుంది. శ్రామిక శక్తి మహిళా. వాటాదేశంలో శ్రామిక శక్తిలో మహిళా వాటా2018–2019 లో దేశ శ్రామిక శక్తిలో గ్రామీణ మహిళల భాగస్వామ్యం19.7 శాతం ఉండగా 2020బి2021 నాటికి27.7 శాతానికి చేరింది 2022బి2023 నాటి ఆర్థిక సర్వేలో వెల్లడైంది. పీర్యడికల్ లేబర్ ఫోర్స్ కాలానుగుణ కార్మిక శక్తి సర్వే ప్రకారం2021బి22 లో దేశములో 15 యేళ్ళ లోపు ఆడపిల్లల్లో 32.80 శాతం శ్రామిక శక్తిలో భాగస్వాములు అయ్యారని కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం లోకసభలో వెల్లడించింది దేశములో.జరిగే పలు రకాల ఆర్థిక కార్యక్రమాలలో మాహిలల భాగస్వామ్యం ఆశించ విధంగా లేదు కొన్ని రంగాలలో మహిళలు స్వశక్తితో ఎదుగుతున్నప్పటికి ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ పేద మధ్య తరగతి మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోలేక పోతున్నారు సమాజములో ఉన్న కొన్ని సామాజిక పరిస్థితులు మహిళలను రెండవ తరగతి పౌరులుగా బావించే సమాజ స్థితి పురుషుల మీద ఆధారపడి వుండడం మొన్నగు పరిస్థితులు వారిని ఎదుగనివ్వడం లేదు. ఆసక్తి ప్రతిభ వున్నప్పటికీ ఆర్థిక కార్యకలాపల్లో వారి బాగస్వామ్యం అల్పంగ వుంది. లింగ వివక్షభారత్ దేశంలో స్త్రీ' పురుష అసమానతలు 'లింగ వివక్ష రూపుమాపితే 2025 నాటికి భారత దేశ ఆర్థిక వ్యవస్థలో స్థూల జాతీయ ఉత్పత్తికి అధనంగ 77 వేలకోట్ల డాలర్లు చేకూరుతాయని గతంలో "మేకెన్సి గ్లోబల్ ఇన్సి ట్యూట్" అధ్యయనంలో వెల్లడైంది .ఇది పాలకులకు కను విప్పు కావాలి. ప్రభుత్వం సంస్కర ణలు చేపట్టాలి మహిళాభివృదికి ప్రభుత్వం సంస్థాగత సంస్కరణలు మార్పులు పాలనా పరమైన మార్పులు చేపట్టాలి. ఆడపిల్ల "ఆడపిల్లే "అనే మానసిక స్థితి మారాలి ఆడ పిల్లలను బారంగ బావించే మానసిక స్థితి నుండి సమాజం బయట పడాలి .కుటుంబంలో మగ పిల్లలు ఆడపిల్లలు అన్న వివక్ష చూపకుండ సమానత్వాన్ని పాటించాలి. ఆడపిల్ల" ఆడ పిల్లే" అన్న సామాజిక వాతావరణాన్ని సమూలంగా మార్చాలి. భ్రూణ హత్యలు నిషేధించాలికడుపులో పెరుగుతుంది ఆడ శిశువు అని తెలియగానే ఆడ శిశువును అమ్మ కడుపులోనే మట్టుబెట్టే భ్రూణ హత్యలను నిషేధించాలి. ఆడశిశువులను అంతం చేసే కార్యకలాపాల మీద చట్టబద్ధమైన కటిన చర్యలు అమలు చెయ్యాలి.దేశ ప్రగతి బిమహిళలు చోదక శక్తిద ేశప్రగతికి మహిళా లోకం చోదక శక్తిగా ఎదగటానికి మహిళలు పనిచేసే చోట విద్యాలయాల్లో బహిరంగ ప్రదేశాల్లోనూ మహిళలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలి. మహిళా హక్కుల రక్షణ 'బరోసా' భద్రత కల్పించాలి. సత్వర న్యాయం అందించాలి మహిళ మీద జరిగే అత్యాచారాలు దాష్టికాలు అరికట్టడానికి సత్వర విచారణ చేపట్టి బాధితులను శిక్షిం చడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి.పితృస్వామిక వ్యవస్థబి విముక్తి సమాజాన్ని పితృస్వామిక వ్యవస్థనుం డివిముక్తిచేయడానికి మహిళా సంఘాలు' 'యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు' లింగ సమానత్వం మీద చైతన్య కార్యక్ర మాలుచేపట్టాలి.లింగ ఎమానత్వ అంశాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి,ప్రభుత్వం విద్యా సంస్థల్లో లింగ సమానత్వాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. పాఠ్యాంశాల్లో లింగ వివక్షత అంశాలను తొలగించాలి.మహిళా సాధికారిత పరిశోధన మహి ళా సాధికారిత విద్యావకాశాలు అభివృధి వ్యూహాలను సమస్య లను పరిశోధన చేయడానికి అమ్మాయిలను ప్రోత్సహించాలి. ప్రభుత్వం బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలి.సమాన వేతనాలచట్టాన్ని అమలు చేయాలి ఒకే రకమైన పని 'ఉద్యోగం చేస్తున్న స్త్రీ పురుషుల మధ్య వేతన వివక్షపాటించకూ డదు.సమాన పనికి సమాన వేతన చట్టాలను అమలు చెయ్యాలి. మహిళలను పారిశ్రామిక వేత్తలు గాప్రోత్సాహించాలి పారిశ్రామిక' సేవా రంగాల్లో ఔత్సాహిక మహిళను ప్రోత్సహిం చడానికి బ్యాంకు రుణ సదుపాయం కల్పించాలి. మహిళాభివృది కేంద్రంగా వ్యవసాయ 'పారిశ్రామిక 'సేవా రంగాలలో అభివృధి వ్యూహాలను అమలు చేసినపుడు మాత్రమే మహిళా అభివృధి జరిగి మహిళా ఆర్థిక సాధికారత సాధ్యమౌతుంది.

# కాఫీ విత్ మధు..



అరుదైన నటీమణి కీ.శే. గిరిజకి వర్ధంతి నివాళుల ప్రాభవం తరిగి పోయింది. వైభవాలు కరిగిపోయాయి.కేవలం 2 సినిమాల నిర్మాణం గిరిజని అధోగతికి తీసుకెళ్ళాయి అంటారు.కలిసి రాని వెన్నో ఉంటాయి కానికాలం లో...ఎ.సి. గదుల్లో...పడవల్లాంటి కార్లలో తిరిగిన గతవైభవం తో..దేహీ అని ఎవరినీ దేబిరించలేని స్వాభిమానం...మద్రాసు లో కేవలం 10 చదరపు అడుగుల మారుమూల గదికి పరిమితం చేసిన పరిస్థితి...సన్మానం చేస్తుంటే...హైదరాబాద్ కు కూడా రాలేని పరిస్థితులు !రాను పోను ఛార్జీలు పెట్టేనే హైదరాబాదొచ్చి...సన్మానం పేరున అభిమానులు ఇచ్చింది పుచ్చుకున్న దౌర్బల్యం!అసలెప్పుడు మరణించారో కూడా ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి!ఓ 2 దశాబ్ధాలు తిరుగులేని హాస్య నటిగా చక్రం తిప్పిన గిరిజది!రేలంగిగిరిజ....ఆ జంట అలా సెట్టయ్యారు. రేలంగి – గిరిజ....వెరసి రేలంగిరిజ!సెట్టు మీద....ఈ సెట్టయ్యిన జంట ఉంటే....నవ్వులు విరపూస్తాయి ఆ మూవీలో.సూర్యకాంతం– రమణారెడ్డి.అల్లు రామలింగయ్య – ఛాయాదేవిరేలంగి – గిరిజ.పద్మనాభం – గీతాంజలి.రాజబాబు – రమాప్రభ.సుత్తివేలు – శ్రీలక్ష్మిబ్రహ్మానందం – కోవై సరళ.ఇలా తెలుగు వారి అదృష్టం కొద్దీ....హాస్య జంటలు అలా కుదిరారు మనకు.వెండి తెర మీదే కాక.... రేలంగి – గిరిజ వ్యక్తిగతంగా కూడా చాలా సన్నిహితులైన జంటగా అందరికీ తెలిసినదే.ఆ రోజుల్లో దాసరి రామతిలకం....అనే గాయక నటీమణి...నాటకాలలో ఎంతో ఘనత వహించారు. ఆవిడకు కంకిపాడులో... 1938 లో....మార్చి 3 న పుట్టిన గిరిజ...గుడివాడలో పెద్దమ్మ దగ్గరే చదువుకుని...13 వ ఏట...తల్లి దగ్గరకొచ్చేసింది.తల్లి నాటకాలలో పాత్రలు పోషిస్తూ...1950లో కస్తూరి శివరావు తీసిన పరమానందయ్య శిష్యుల కథ(1950) లో కథా నాయికగా నటించి...రేలంగి దృష్టిలో పడ్డారు గిరిజ. 14 ఏళ్ళ పడుచు ప్రాయంలో....రేలంగి గారి రెకమెండేషన్ తోనే.....నరుడా ఏమి నీ కోరిక?....అనే డైలాగ్ తో పాతాళ భైరవిలో నటించింది. నవ్వితే నవరత్నాలు(51), ధర్మదేవత(52)....ఇక వెను తిరిగి చూచుకోవలసిన అవసరం లేకుండా పోయిందావిడకు.కేవలం...రేలంగి సపోర్ట్ ఉందని కాదు. పర్ఫెక్ట్ టైమింగ్ రైమింగ్....యాక్షన్ రియాక్షన్.... అన్నింటా ఆరితేరిన నటిగా గుర్తింపు పొందాక.....1950 – 1969....షుమారు 2 దశబ్ధాలు గిరిజ తెలుగు సినీ హాస్య రంగాన మకుటంలేని యువరాణి గా వెలుగొందినా....నవరసాలలో....ఏ రసమైనా అవలీలగా చేసేయటం తనకో ఎస్సెట్ అయ్యింది. ఎటువంటి రోల్ అయినా న్యాయం చేయగల కెపాసిటీ ఆవిడ గారిది.ఎన్.టి.ఆర్, ఎ.ఎన్.ఆర్, జగ్గయ్య, రమణమూర్తి, హరనాథ్, చలం....ఇలా ఎందరి ప్రక్కనో హీరోయిన్ రోల్స్ కూడా చేసిన ఘనత గిరిజది!జయలలిత, రజనీ కాంత్.... నివాసముంటున్న వీధిలోనే.....రెండంతస్తుల మేడ లో ఎంతో వైభవంగా బ్రతికిన వారావిడ!అదృష్టం అందలం ఎక్కిస్తే....బుద్ధి బురదలోకి లాగుతుందని...ఓ సామెత! అది అక్షరాలా...గిరిజ విషయంలో జరిగింది మరి.ఎందరు వద్దని వారించినా... .రేలంగి వంటి వ్యక్తి...స్వయంగా బోధించినా వినక....సన్యాసి రాజు అనే ఓ అసిస్టెంట్ డైరెక్టర్ ను పెళ్ళాడేసింది!ఇక భర్తను పైకి తీసుకొద్దామని....ఆయన ప్రోద్బలంతోనో....తన దుర్బలత్వం తోనో... భలే మాస్టారు(69) పవిత్ర హృదయాలు(71) అనే రెండు మూవీస్ తీసింది నిర్మాతగా. రెండిట్లో హీరో.... ఎన్.టి.ఆర్. అయినా రెండూ ఫ్లాప్!దర్శకుడుగా పైకి తీసుకొద్దామనుకున్న భర్త సన్యాసి రాజు.....రేసులాడి...తాగి తాగి....ఒక ఆడపిల్లని....చేతిలో పెట్టి....చని పోయాడు!పోయేలోగా... .రెండు భవనాలు, ఆస్తులు, నగా– నట్రా...అన్నీ ఊడ్చేసి పోయాడు మహానుభావుడు!ఈ లోగా తల్లి, అక్క, వదిన, పని మనిషి లాంటి పాత్రలు....వేసుకుంటూ...కుమార్తె శ్రీగంగ ను స్టార్ చేయాలనుకుంటే...ఆ అమ్మాయి...మేఘ సందేశం ఏదో మూవీలో చెల్లెలుగా వేసి....సలీమా అని పేరు మార్చుకుని.... మళయాళ ఇండస్ట్రీ కెళ్ళి పోయింది. ఏదో నటిగా కొన్ని మూవీస్ లో యాక్ట్ చేసినా....అది అంతంత మాత్రమే!ఇక అంతటి వైభవంగా బ్రతికిన....గిరిజ చిన్న గదిలో...ఇతర స్నేహ నటీమణులైన రాజశ్రీ,రమాప్రభ భీష్మ సుజాత ల దయతో...పూట గడుపుకునే స్టేజి కొచ్చింది!పైసా ఉంటే అందరు మాకు బంధువులంటారు...దగ్గర బంధువులంటారు!పైసా పోతే, కన్న బిడ్డలే...ఛీపో అంటారు..చెవులకు చేటలు కట్టారు!

సూర్య చంద్రులు మారలేదులే...
చుక్కలు మొలవక మానలేదులే!
మనిషికి ఉన్న స్వార్థపరత్వం!
మారడమంటే సులువు కాదులే!

మారదు...మారదు...మనుషుల తత్వం...మారదు!గిరిజ గారే డాన్స్ చేసిన ఈ గీతం అక్షర సత్యం. కేవలం ఆవిడ విషయంలోనే కాదు. కలిలో ప్రతి ఇంట నిత్యం...చవిచూస్తున్న చేదు నిజాలు!మరణించాక....పరువు కోసం ఎన్నైనా చెప్తారు... వంశోద్ధారకులు!ఆ రోజు టీ త్రాగి...పడక కుర్చీలో కూర్చుంది. హార్ట్ అటాక్ తో పోయారు....అంతే! అని సర్దుకుంటారు!కానీ ఎవరి జీవితం వారిది.ఎలా గడిపారో గతంలో....ఖచ్చితంగా చెప్పగల వారు ఎవరికి వారే! అంతే.అద్భుతమైన హాస్య నటీమణిగానే కాక....అన్ని పాత్రలూ తన దైన శైలిలో పోషించి స్వీయ జీవితాన అవరోహణ పర్వంలో అగాధాలను చవి చూచి అమరులైన గిరిజకు వర్ధంతి నివాళులు. **సేనాధిపత్యం రమేష్**

# గురువు దైవానికి ప్రతిరూపం జీవితానికి దారి దీపం

గురువు అంటే త్రిమూర్తి స్వరూపం అజ్ఞానం నుండి జ్ఞానం వైపు నడిపించి అజ్ఞానమనే చీకటిని పారగొట్టేవాడు జాతి వికాస మార్గదర్శి విజ్ఞాన భవనాల నిర్మాత విజ్ఞానాన్ని పెంచేది ప్రపంచానికి విజ్ఞానాన్ని పంచేది గురువే గురువు శిష్యుల్లో సంకల్పశక్తిని పాదుకొలిపి లక్ష్య సాధన సామర్థ్యాలకు ప్రేరేపక శక్తిగా నిలిచేవాడు విద్యార్థుల్లో సృజన దక్షత నైపుణ్యం ఉత్సుకత పట్టుదల ప్రతిభ ప్రశ్నించడం విశ్లేషించడం పరికల్పన పరిష్కారం విజ్ఞాన వికాస శక్తి సామర్థ్యాల ఉద్దీపనకు ఊతంఇచ్చే జ్ఞాన శిల్పులు గురువులు తనజ్ఞాన బోధనతో విజ్ఞాన ప్రపంచంలో శిష్యులకు వెలుగును ప్రసాదిస్తాడు జీవితానికి అర్థం కల్పిస్తాడు అజ్ఞాన అంధకారం నశింప చేసి వెలుగు వైపు నడిపిస్తాడు మంచి చెడుల వివక్షను తెలిపి బతుకు బండి నడుపు బాట చూపి జీవన సాఫల్యతకు మార్గాన్ని నిర్దేశిస్తాడు జీవన సమరంలో సమస్యల పరిష్కార మార్గదర్శి గురువు ఎంతో శాంతంగా ఉండి తన బిడ్డల కన్నా ఎక్కువగా ప్రేమించి మరింత జ్ఞానాన్ని శిష్యులకు పంచుతాడు చైతన్యం కలిగించే విద్యను అందించి శిష్యులను తేజోవంతులుగా జ్ఞానవంతులుగా తీర్చి దిద్ది వినూతన ఆవిష్కరణల రూపశిల్పి గురువు శిష్యులను విజ్ఞాన ఖనిగా మార్చే శక్తి గురువు జీవన విద్యలో మెలుకువలు చెప్పి ఆత్మవిశ్వాసాన్ని పట్టుదలను ప్రేరేపించి ప్రగతి పురోగతి చూపే బాటసారి అభ్యుదయ భావాలను ఆవి ష్కరించి అభివృద్ధికి దశ దిశ నిర్దేశిస్తాడు మనిషి జననం నుండి మరణించే వరకు ప్రతి విషయంలో గురువు ఉంటాడు భారతీయ సంస్కృతిలో గురువు పరంపర ప్రత్యేకత సంతరించుకుంది గురువు భగవంతునికి భక్తునికి మధ్య సంధాన కర్త అజ్ఞానంగా వున్న మనకు విజ్ఞానం బోధిస్తాడు అదమరిచి వున్న మనకు అర్థశాస్త్రం బోధిస్తాడుఆర్థిక అక్షరాస్యత పరిజ్ఞాన పరివ్యాప్తి స్పృహను మనలో సృష్టిస్తాడు పౌరశాస్త్రం చరిత్ర చెప్పి సంస్కృతి పాలన ధర్మ రక్షణ పట్ల కార్యోన్ముఖులనుచేస్తూ చరిత్రను భోదించి దేశభక్తిని ప్రేరేపించి వెన్నంటి వుండే కొండంత అండ గురువుపామరులను పండితులను చేసే నిర్మలమైన స్వచ్ఛమైన ప్రేమ ఆప్యాయతలు చూపే దైవం గురువు గురువు దైవానికి ప్రతిరూపం జీవితానికి దారి దీపం గురువు విద్యతో పాటు వినయం విచక్షణ తాత్వికత తార్కికత నేర్పిస్తాడు పరిశీలన పరికల్పనపరిశోధన వివరణవిశ్లేషణా శక్తి సామర్థ్యాల ఉద్దీపనకు ఉత్ప్రేరకంగా నిలుస్తాడు చీకట్లను తొలగించి వెలుగులు పంచేదివ్వె గురువుజీవితానికి గమ్యాన్ని మార్గనిర్దేశం చేసే మహర్షి గురువుఉన్నత స్థాయిలో శిష్యుల ప్రగతికిపాటుపడి దారి చూపే జ్ఞాన జ్యోతి గురువు సమాజంలో అజ్ఞానాన్ని తరిమివిజ్ఞానాన్ని పెంచి మంచి తనం మమతనుపంచి మానవీయవిలువల ఆవిష్కర్తగురువుమేథో సామర్థ్యాలు పెంచుకొనిభారత దేశ కీర్తి ప్రతిష్టలు పెంచుదాం భారతీయ నాగరికత సంస్కృతి ఆధ్యాత్మికతనుజగతిన చాటుదాం గురువు లేకుంటే ప్రగతి కొరవడి ప్రపంచం అంధకారంలో కూరుకు పోతుందిజీవితాలకు మార్గనిర్దేశనంచేసి జ్ఞానాన్ని అందించిముక్తి వైపు నడిపిన గురువులను గురు పూర్ణిమ రోజు పూజించడం భారత దేశ సాంప్రదాయ పరం పరను కొనసాగిద్దాంఉత్తమ పౌరులుగాఎదుగుదాంఉజ్జ్వల భవిష్యత్తుతో ఉన్నత స్థాయిలో విజ్ఞాన భారత్ వికసిత భారత్ నిర్మాణ ప్రక్రియలో భాగస్వాములమై ప్రగతిశీల ప్రతిభా ఆవిష్కరణలతో భారత్ ను విశ్వ గురువుస్థాయికి చేర్చుదాం నేటి పిల్లలను రాబోయే తరానికి దూతలుగా తీర్చి దిద్దేగురువులకు వందనం అభివందనం. **నేదునూరి కనకయ్య**

# మృతి చెందిన లైన్ మెన్ కుటుంబానికి ఆర్థిక చేయూత

## లైన్ మెన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, రూ.32.25 లక్షల ఎక్స్ గ్రేషియో అందజేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**మైలవరం, (ఇబ్రహీంపట్నం), సెప్టెంబర్ 5: (ఆంధ్రపత్రిక) :** ఇటీవల కృష్ణా నది వరదనీటిలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన లైన్మెన్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంది. లైన్ మెన్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, రూ. 32.25 లక్షల ఎక్స్ గ్రేషియో, అతని పిల్లలకు డిగ్రీ పట్టభద్రులు అయ్యేంత వరకు సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ. 25వేలు చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం రాత్రి చెక్కును, ఉత్తర్వులను బాధిత కుటుంబానికి అందజేశారు. విధి నిర్వహణలో ఉన్న లైన్ మెన్ మృతి గురించి, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని, మంత్రి నారా లోకేష్ దృష్టికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తీసుకువెళ్లారు. దీనిపై సత్వరమే స్పందించిన ఆయన బాధిత కుటుంబాన్ని ఆదుకున్నారు. ఇబ్రహీంపట్నంకు చెందిన విద్యుత్ శాఖ లైన్ మెన్ వజ్రాల కోటేశ్వరరావు (40) ఈ నెల 1న కిలేశపురంలో మూలపాడుకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ వద్ద బ్రేక్ డౌన్ మరమ్మతులు చేస్తుండగా కృష్ణానదికి అకస్మాత్తుగా వరద ఉధృతి పెరిగి నీటిలో మునిగి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబం పెద్దదిక్కు కోల్పోయింది. ఈ నెల 3న మృతదేహాన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ స్వయంగా సందర్శించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం రాత్రి ఇబ్రహీంపట్నంలోని మృతుని నివాసానికి విచ్చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎక్స్ గ్రేషియో చెక్కును, ప్రభుత్వ ఉద్యోగ నియామకపు పత్రాన్ని, పిల్లల చదువులకు సంబంధించి ఆర్థిక సాయం ఉత్తర్వులను బాధిత కుటుంబానికి అందజేశారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నేతలు పాల్గొన్నారు.

# ఎల్.బి.ఆర్ .సి.ఇ లో ఉపాధ్యాయ దినోత్సవం



**మైలవరం, సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజ నీరింగ్ కళాశాలలో ఎన్.ఎ స్.ఎస్ యూనిట్ మరియు కళాశాల ఫాకల్టీ క్లబ్ ఆధ్వ ర్యంలో కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమనైదని, విద్యార్థులకు గురువు తండ్రి మరియు దైవం లాంటి వారని, వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా తమ వంతు కృషి చేయాలని మరియు విద్యలోనే కాకుండా వారికి క్రమ శిక్షణ, మంచి అలవాట్లను నేర్పాలని, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాలలోని ఉత్తమ అధ్యాపకులను ఎంపిక చేసి వారికీ "బెస్ట్ టీచర్" అవార్డులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, డీన్ అకాడమిక్స్ డా.ఎం .శ్రీనివాస రావు, డీన్ ఆర్ అండ్ డి డా.యస్. పిచ్చిరెడ్డి మరియు అన్ని విభాగముల విభాగాధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది



**ఆగిరిపల్లి సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) :** అగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు గ్రామంలో భారీ వర్షాలకు, వరదలకు దెబ్బ తిన్న పంట పొలాలను రాష్ట్ర గృ హ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రత్తి రైతు వై. లక్ష్మణరావు తాను 50 ఎకరాలలో పత్తి పంట వేయగా సుమారు 50 లక్షల వరకు నష్టం వాటిల్లిందని మంత్రి దృష్టికి తీసుకువచ్చి, తనకు న్యాయం చేయాలనీ కోరగా, మంత్రి సదరు రైతు పొలాన్ని స్వయంగా పరిశీలించి పంట పొలాల్లో వరదనీరు తగ్గిన తరవాత పంట నష్టాలపై సర్వే చేసి నివేదిక సమర్పించాలని వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో , పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా 27 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**మైలవరం, సెప్టెంబర్ 5: (ఆంధ్రపత్రిక) :** మదర్ తెరిసా 27వ వర్ధంతిని పురస్కరించుకొని గురు వారం నాడు మైలవరం సెంటర్ లోని మదర్ తెరిసా విగ్రహానికి మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నోబెల్ అవార్డు గ్రహీత, భారతరత్న సెయింట్ మదర్ థెరీసా వర్ధంతిని పురస్కరించుకొని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు, యువతకు, రైతులకు, అనాథలకు, వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు సమాజంలో తమవంతుగా ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ రోజు కూడ ఆస్పటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరిండెట్ డాక్టర్ అమర్, గైనకాలజీ డాక్టర్ జరీనా, డాక్టర్ నిహిత, ట్రస్ట్ కో ఆర్డినేటర్ వంగూరి రమేష్ బాబు, కోశాధికారి ద్రోణవల్లి విజయలక్ష్మి, సభ్యులు కాసుల నాగమణి, అరుణ, ధనలక్ష్మి గంటా రామ్మోహన్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధికి లక్ష రూపాయల చెక్కు అందజేత



**ఆగిరిపల్లి సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి పశ్చిమ కృష్ణా జిల్లా పెస్టిసైడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు మండల ఎరువులు, పురుగుమందుల, డీలర్స్ అసోసియేషన్ వారు నూజివీడు శాసనసభ్యులు రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్ధసారథిని కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద "వరద బాధితుల "సహాయార్థ లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మూడు మండలాల ఎరువులు, పురుగుమందుల డీలర్స్ ను పేరుపేరునా అభినందిస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులైన ఆగిరిపల్లికి చెందిన మండలపు రామ సురేష్, యడురు శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

# వరద బాధితులకు లక్ష రూపాయల విలువైన వస్త్రాల వితరణ

## మానవత్వం ప్రదర్శించిన పసుపులేటి నరేష్



**మైలవరం, సెప్టెంబర్ 5: (ఆంధ్రపత్రిక):** ఇటీవల సంభవించిన పెను తుఫాను కారణంగా వచ్చిన వరదలకు విజయవాడ సమీపంలోని అనేక ప్రాంతాలు ఇళ్ళు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకొని అనేకమంది నివాసితులు నిరాశ్రయులయ్యారు. పసిపిల్లలు, వృద్ధులు, మహిళలు రోజుల తరబడి జలదిగ్బంధంలోనే చిక్కుకొని సాయం కోసం ఆర్తనాదాలు చేశారు. ఈ సమయంలో సాయం కోసం ప్రభుత్వం నుండి స్వచ్ఛంద సంస్థల నుండి ఆహారం నీరు నిత్యవసరాల కోసం ఎదురుచూశారు. ఇటువంటి పరిస్థితులలో ఎన్టీఆర్ జిల్లా మైలవరానికి చెందిన సాయి మాధవ ఎక్స్ రే అండ్ ల్యాబ్ అధినేత పసుపులేటి నరేష్ మానవతా దృక్పథంతో స్పందించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కర్తవ్యం గా భావించారు. వెంటనే లక్ష రూపాయలు పైబడి విలువైన వస్త్రాలను వరద బాధిత పిల్లలకు, పెద్దలకు, మహిళలకు అవసరమైన వస్త్రాలను కొనుగోలు చేసి వారికి స్వయంగా అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నిలువ నీడ లేక, తినటానికి తిండి లేక, కట్టుకోవడానికి దుస్తులు లేక అల్లాడిపోతున్న అభాగ్యులకు పసుపులేటి నరేష్ వితరణతో వస్త్రాలు ఒనకోరటంతో బాధితులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. సంపాదించటమే కాక సంపాదించిన దానంలో కొంత సొమ్మును నిరుపేదలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న కుటుంబాల అవసరాలను తీర్చేందుకు దానధర్మాల రూపంలో అందజేసేవారు మానవ రూపంలో ఉన్న దేవుళ్ళు అని బాధితులు కొనియాడుతున్నారు. కాగా నరేష్ దాతృత్వానికి బాధితులతో పాటు, పలువురు పుర ప్రముఖులు సైతం అభినందనలు తెలియజేస్తున్నారు. నరేష్ దాతృత్వాన్ని శ్రీకృష్ణదేవరాయ ఉద్యోగ జేఏసీ నాయకులు పగడాల ప్రభాకర్ రావు అభినందించారు.

# మైలవరం నియోజకవర్గంలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

## కేంద్రమంత్రి, ఏపీ మంత్రి నారా లోకేష్‌తో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**మైలవరం, (విజయవాడ రూరల్), సెప్టెంబర్ 5: (ఆంధ్రపత్రిక):** వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఏపీ మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి తో కలసి మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం సాయంత్రం పరిశీలించారు. విజయవాడ రూరల్ జక్కంపూడి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలో ఎన్.డి.ఆర్.ఎఫ్ బోట్లపై ప్రయాణించి అక్కడి వరదనీటిలో మునిగిన అపార్ట్ మెంట్ లను, కాలనీ వాసుల కష్టాలను స్వయంగా పరిశీలించారు. దాదాపు గంటన్నర పాటు వరద నీటిలో ముంపు ప్రాంతాలను కేంద్రమంత్రి పరిశీలించారు. వరద ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చిన కేంద్ర మంత్రి కి వరద ముంపుకు గురైన జక్కంపూడి, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీ ప్రాంతాల పరిస్థితుల గురించి, అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు, చేపట్టవలసిన చర్యలు గురించి మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరితో కలసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వివరించారు.

# ఎంపీపీ పాఠశాల నందు ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం



**అద్దంకి సెప్టెంబర్5( ఆంధ్రపత్రిక ) :** పట్టణంలోని మండల పరిషత్ పాఠశాల ఎన్టీఆర్ కాలనీ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కోట అంజమ్మ మాట్లాడుతూ ఈ ప్రపంచంలో గురువే సమస్తం విద్యా బుద్ధులు నేర్పి మన ఎదుగుదలకు తొడ్పడే గురువులకు మనం ఎంతిచ్చిన వాళ్ళ ఋణం తీర్చుకోలేం మనం ప్రయోజకులం అయి ఉన్నత స్థానాలను అధిరోహించడమే వారికి మనమిచ్చే అసలైన గురుదక్షిణ పురాణాలు హీతిహాసాలు సైతం పిల్లల భవితవ్యాన్ని తీర్చి దిద్దడంలో తల్లిదండ్రులు తర్వాత స్థానం గురువుదేనని తెలిపారు అందుకే ఆచార్యదేవోభవ అన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ ఆయన దేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు ఐదవ తరగతి విద్యార్థి వేసిన సర్వేపల్లి వేషధారణ బాగా అలరించినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ జీవనజ్యోతి శ్రీదేవి సీతాదేవి రేణుకాదేవి రోజారాణి సువర్ణలత తదితరులు పాల్గొన్నారు .

# గణపతి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



**బాపట్ల సెప్టెంబర్ 05 (ఆంధ్రపత్రిక) :** గణపతి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని బాపట్ల అర్బన్ సీఐ అహ్మద్ జాని అన్నారు. గురువారం వరకు బాపట్ల పట్టణంలో 32 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రతిష్టించనున్న వినాయకుని విగ్రహం ఎత్తు, బరువు, ఉత్సవాలు నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం,నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో అందజేయాలనీ తెలిపారు. గణేష్ మంటపంలో సౌండ్ సిస్టమ్ రాత్రి 8 గంటల వరకు మాత్రమే అనుమతి ఉందన్నారు. ఆన్లైన్లో నుండి అనుమతి పొందిన క్యూఆర్ కోడ్ మంటపంలో తప్పనిసరిగా ఉంచాలనీ సూచించారు. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి. గణేష్ మంటపంలో పగలు/రాత్రి తప్పనిసరిగా ఎవరో ఒకరు ఉండాలి. కరెంటు అనుమతి తీసుకోవాలి. ప్రతి ఒక్కరు నిబంధనల ప్రకారం అనుమతి తీసుకోవాలి. గణపతి విగ్రహాలను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు నిమజ్జనం చేయాలి. రహదారుల ప్రక్కన వినాయక మండపాలు, పందిర్లు వేసి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదు. ఇరు ప్రక్కల వారి స్థల అనుమతి తీసుకోవాలి బాణసంచా ఉపయోగించేవారు ఫైర్ పర్మిషన్ తీసుకోవాలిఅన్నదాన కార్యక్రమాలు చేయదలచిన వారు రోడ్లు బ్లాక్ చేయరాదనీ కోరారు. అన్నదాన కార్యక్రమ సమయంలో ఎటువంటి గొడవలు జరగరాదు. ఊరేగింపు ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అందుకు నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలి అని వివరించారు.

# ఆపత్కాలంలో స్వచ్ఛందంగా సాయం అందించాలి



**బాపట్ల సెప్టెంబర్ (ఆంధ్రపత్రిక) :** ఆపత్కాలంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సాయం అందించడానికి ముందుకు రావాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి చెప్పారు. ఇటీవల భారీ వర్షాలతో బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో గురువారం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని అవులవారిపాలెం, గాజులంక, పెసరలంక గ్రామాలలోని ప్రజలు మంచి నీరు లేక తీవ్ర సమస్యగా ఉండటం తో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఈ ప్రాంతాలలో వరద బాధితుల కోసం ఆహారం, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలు, వరదలు వలన అనేక ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి అండగా నిలవాలని ఉద్దేశంతో తమ ఆర్గనైజేషన్ తరపున సభ్యుల సహకారంతో ఆహారం మంచినీరు అందించినట్లు తెలిపారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల వలన అనేకమంది ఆహారం కోసం అలమటిస్తారని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమకు తోచిన రీతిలో బాధితులకు అండగా నిలవాలని ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, ట్రెజరర్ సువర్ణ రాజు సభ్యులు రాజా రమేష్, కందుల శ్రీకాంత్, విన్నకోట శ్రీనివాసరావు, రాబర్ట్ వెస్లీ, బండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసఫ్స్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గుంటూరు, సెప్టెంబర్ 05 (ఆంధ్రపత్రిక) :** స్థానిక నగరంపాలెం సెయింట్ జోసెఫ్స్ పాఠశాలతో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశానికి 2వ రాష్ట్రపతి, భారతరత్న డా? సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ రెవ. సిస్టర్ సిస్సీ ఫ్రాన్సిస్, తెలుగు మీడియం ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీలక్ష్మీ జ్యోతి ప్రజ్వలనం గావించారు. ఈ సందర్భంగా రెవ. సిస్టర్, సిస్సీ ఫ్రాన్సిస్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బుద్ధులతో పాటు ఉతమ విలువలతో కూడిన "విద్యనందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడుతున్న ఉపాధ్యాయులందరికీ గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఉపాధ్యాయులు దేశంలో అత్యుత్తమ ఆలోచనలు గలవారు అని వారు ఇటుకవలె పునాదిగా ఉండాలని, మొక్కవలె ఎదుగుతూ, గడియారం వలె సమయ పాలన పాటిస్తూ, గ్లోబు వలె ప్రపంచీకరణ ఆలోచనలు కలిగి, విద్యార్థులకు దిక్సూచి వలె దిశా నిర్దేశం చేస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్ది వారు ఒక గౌరవ స్థానం. 'సమాజంలో వారు సంపాదించుకునేందుకు గురువులు మార్గదర్శి మార్గదర్శకులు కావాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు, ఇతర విద్యార్థిని విద్యార్థులు తమ గురువులను సత్కరించినారు. ఈ కార్యక్రమం "చూపరులను ఎంతగానో అలరించింది.

# ఏ.ఎన్.యు బాలుర వసతి గృహాల వార్డెనల నియామకం

## ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య గంగాధర్ రావు



**ఏ.ఎన్.యు: సెప్టెంబర్ 05 (ఆంధ్రపత్రిక) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న బాలుర వసతి గృహాలకు నూతనంగా వార్డెనల నియామక ప్రక్రియ జరిగింది. గురువారం వర్సిటీ వి.సి కార్యాలయంలో ఇన్చార్జి వి.సి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు, రెక్టార్ ఆచార్య రత్న శిలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, చీఫ్ వార్డెన్ ఆచార్య మల్లికార్జునరావు లు నియామక పత్రాలను సంబంధిత అధ్యాపకులకు అందజేశారు. అడిషనల్ చీఫ్ వార్డెన్లుగా డాక్టర్ కె. బాల మురళీకృష్ణ (కెమిస్ట్రీ), డాక్టర్ డి. శ్రీనివాసరావు (బయోటెక్నాలజీ), డిప్యూటీ వార్డెన్లుగా పి ప్రతాప్ సారథి (ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్), డాక్టర్ వెంకట శేఖర్( నానో టెక్నాలజీ), డాక్టర్ నంబూరు బాబు (ఎకనామిక్స్), డాక్టర్ కే. శశిధర్ (ఎన్విరాన్మెంటల్ సైన్స్), డాక్టర్ కే. నాగరాజు (మైక్రో బయాలజీ) లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వి. సి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు సదుపాయాల కల్పనలో రాజి లేకుండా ఉండాలని, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో మరి ఏ ఇతర విశ్వవిద్యాలయ వసతి గృహాలలో లేని సదుపాయాలు నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్నాయని సూచించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎన్ వీరయ్య, దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ రవికుమార్, పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య బ్రహ్మాజీ, సి డి సి .డీన్ ఆచార్య రవికుమార్, యూజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్వి కృష్ణారావు, దూర విద్య కేంద్రం స్టడీ సెంటర్ల కోఆర్డినేటర్ డాక్టర్. లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆహారం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## కేంద్ర ప్రభుత్వం నిర్వహించే న్యూట్రిషన్ మంత్ ని సద్వినియోగం చేసుకోండి: ఫార్మా కంపెనీ డైరెక్టర్ ఆళ్ల లీలారాణి




**గాజువాక,(వైజాగ్..), సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** మనం రోజు తింటున్న ఆహారం పట్ల ప్రతి ఒక్కరు కనీస అవగాహన కలిగి ఉండాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహారపు అలవాట్లు,పోషణ విలువలపై అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోలని లీ ఫార్మా సంస్థ డైరెక్టర్ ఆళ్ల లీలా రాణి పేర్కొన్నారు.

లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమెయిన్ ఇండియా సంస్థల సంయుక్త అధ్వర్యంలో ప్రాజెక్ట్ స్మూత్ వాక్ పేరుతో నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పోషణ మాసం అభియాన్ కింద, నేషనల్ న్యూట్రిషన్ మంత్ - పోషణ మాఘ్ 2024 సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి తెలిపారు. ఈ సంర్భంగా లీలారాణి మాట్లాడుతూ , లీహెల్త్ డొమెయిన్ సెప్టెంబరు 1 నుండి 30 వరకు నెలపాటు అవగాహన కారిక్రమాలు ప్రారంభించింది. పోషణ మాఘ్ కు అనుగుణంగా, ప్రాజెక్ట్ స్మూత్వాక్ ఇనిషియేటివ్ న్యూట్రిషన్ కనెక్ట్ కింద పాఠశాలలు, కాలేజీలు, కార్పొరేట్ సమస్థలు మరియు అంగన్వాడీ కేంద్రాలు కలిసి వివిధ పోషణ మరియు వెల్నెస్ కార్యకలాపాలకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు.అవగాహక కార్యక్రమాల్లో బాగంగా ఉచిత మెడికల్ క్యాంపులు,ప్రజలకు పోషకాహార పంపిణి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని లీలారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో పలు సేవ సంస్థల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ-డయాబెటిస్ నిర్వహణకు డా. రోహిణి పాటిల్ పోషకాహార గైడ్



**విజయవాడ,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** ప్రీడయాబెటిక్ కేసులు పెరుగుతున్నందున, ఆరోగ్యాన్ని నిర్వహించడానికి చురుకైన చర్యలు తీసుకోవడం చాలా కీలకం. ప్రీ-డయాబెటిస్‌ను తిప్పికొట్టడానికి, పోషకాహార నిపుణులు డాక్టర్ రోహిణి పాటిల్, మీ ఆహారంలో నిర్దిష్ట ఆహారాలను చేర్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆమె సూచనల ప్రకారం.. ప్రీ-డయాబెటిక్ డైట్‌లో బాదం, ఆకు కూరలు, గ్రీక్ యోగర్ట్, లీన్ ప్రొటీన్, తృణధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి. శారీరకంగా చురుకుగా ఉండడం కూడా అంతే ముఖ్యమంటూ కనీసం 30 నిమిషాల శారీరక శ్రమ, వారానికి ఐదు రోజులు నడక, యోగా లేదా మితమైన వ్యాయామాలను సిఫార్సు చేస్తున్నారు.

## తెలంగాణ ప్రభుత్వంతో మెటా భాగస్వామ్యం




**విజయవాడ,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ఆవిష్కరణలను పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్తూ, తెలంగాణ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ (ఐటి, ఈ అండ్ సి) శాఖతో రెండు సంవత్సరాల కోసం భాగస్వామ్యం చేసుకున్నట్లు మెటా ప్రకటించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఇ-గవర్నెన్స్, పౌర సేవలను మెరుగుపరచడానికి ఏఐ వంటి తాజాగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో ప్రభుత్వ అధికారులు, పౌరులకు సాధికారత ఇస్తుంది. తాజా లామా 3.1 మోడల్‌తో సహా మెటా యొక్క ఓపెన్-సోర్స్ జనరేటివ్ ఏఐ సాంకేతికతలపై ఆధారపడి ఇ-గవర్నెన్స్ సొల్యూషన్‌ల విస్తరణను వేగవంతం చేయటానికి తెలంగాణ ప్రభుత్వానికి మెటా సహకరిస్తుంది.

## సామ్‌సంగ్ నుంచి బెస్పోక్ ఏఐ డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్ సిరీస్




**విజయవాడ,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** ప్రముఖ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, భారతదేశంలో తమ కొత్త బెస్పోక్ ఏఐ డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్ సిరీస్‌ను ఆవిష్కరించింది. బెస్పోక్ డిజైన్, స్మార్ట్ థింగ్స్ ఏఐ ఎనర్జీ మోడ్, స్మార్ట్ థింగ్స్ హోమ్ కేర్, స్మార్ట్ ఫార్వర్డ్, కన్వర్టిబుల్ 5 ఇన్ 1, ట్విన్ కూలింగ్ ప్లస్, యాక్టివ్ ఫ్రెష్ ఫిల్టర్ ప్లస్ వంటి అధునాతన ఏఐ ఫీచర్లతో, ఈ కొత్త శ్రేణి భారతీయ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. సామ్‌సంగ్ యొక్క కొత్త బెస్పోక్ ఏఐ డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్ సిరీస్ మూడు సామర్థ్యాలలో లభిస్తుంది.

## ప్రిన్సిపాల్ ప్రవీణకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**నూజివీడు సెప్టెంబర్ 5, (ఆంధ్రపత్రిక ):** ముసునూరు ఏపీ ఆర్ ఎస్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కొండాబత్తుల ప్రవీణ ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు పొందారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన ఏలూరు లో కలెక్టర్ కె. వెట్రి సెల్వి , జెసి దాత్రి రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరిం చారు.2023 -24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రభుత్వం ఈ అవార్డును అందజేసి ంది. పాఠ శాలలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ విద్యార్థులం దరూ ఉత్తీర్ణత పొందే విధంగా ప్రిన్సిపల్ తీసుకున్న నిర్ణయాలు పట్ల పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా సహోపాధ్యాయులు , నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యా కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ ను అభినందించారు.

# సీఎం సహాయ నిధికి కిలారపు శ్రీనివాసరావు పామర్రు రూ.10లక్షల ఆర్థికసాయం



**విజయవాడ,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** వరద ప్రభావిత ప్రాంతాల్లో పది టైర్ల టిప్పర్ 10 మరియు ఐదు ప్రోక్లైన్ల ద్వారా నెలరోజుల పాటు ఉచిత సేవలు ఇటీవల సంభవించిన వరదల్లో సర్వసం కోల్పోయిన బాధితుల సహాయార్థం పామర్రు నియోజకవర్గానికి చెందిన కిలారపు శ్రీనివాసరావు ఏపీ సీఎం సహాయ నిధికి రూ, 10లక్షల రూపాయలు విరాళం చెక్ ను ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వయంగా అందజేశారు. బుడమేరు వరద బాధితుల సహాయార్థం 200 సామర్థ్యం గల 5 ప్రొక్లెయినర్, పది టైర్ల టిప్పర్ 10, వరద ప్రభావిత ప్రాంతంలో నెల రోజుల పాటు ఉచితంగా సేవలందించనున్నారు... కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, దొడ్డక ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

# గడ్డం ఈశ్వరికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం



**ఒంగోలు, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** ప్రకాశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును గురువారం ఒంగోలులో అందుకున్నారు ప్రముఖ సాహితీవేత్త, హైస్కూల్ టీచర్ గడ్డం ఈశ్వరమ్మ. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రకాశం భవన్ లో జరిగిన గురుపూజోత్సవంలో ఆమెను ఘనంగా సత్కరించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ అభ్యుదయ మార్గదర్శిగా నిలుస్తున్నారు ప్రముఖ సాహితీవేత్త, హైస్కూల్ టీచర్ గడ్డం ఈశ్వరమ్మ. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం లోని మండల కేంద్రమైన పెద్ద చెర్లోపల్లి (పిసి పల్లి) జడ్పి ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. సాహిత్యరంగంలో జి. ఈశ్వరీ భూషణం అనే కలం పేరుతో అనేక రచనలు చేస్తున్నారు. విద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా రంగాల్లో తనదైన శైలిలో రాణిస్తున్నారు. ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలిగా విశేష సేవలందిస్తున్నారు. శ్రీశ్రీ కళావేదిక ప్రచురణల్లో భాగంగా ఈశ్వరి కలం నుంచి జాలువారిన "మట్టిపాదం" కవితా సంపుటి గొప్ప పేరు తెచ్చి పెట్టింది. ఉత్తమ ఉపాధ్యాయులంటే, కాలక్రమేణా పిల్లవాడికి తన అవసరం లేకుండా చేసేవారే" అన్నది సరైన సమాధానంగా భావిస్తున్నారామె. చేపను ఇవ్వడం కాదు, పట్టడం నేర్పించాలి అంటారామె. సెప్టెంబర్ 5 వ తేది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఒంగోలు కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. తాను 1996 డి.ఎస్సీ. పోటీపరీక్షలో ఎంపికై 1997 జనవరి 30 వ తేదీ విధుల్లో చేరినట్లు చెప్పారు. నిబద్ధత, అంకితభావంతో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ సుదీర్ఘ అనుభవం గడించానన్నారు. ఉపాధ్యాయుల ఎంపికలో అభ్యర్థులకున్న పరిజ్ఞానాన్ని, వారి జ్ఞాపకశక్తిని పరీక్షించడంతో పాటు, వారి బోధనా సామర్థ్యాన్ని కూడా పరీక్షించాలన్నారు. వృత్తి పట్ల ఇష్టమున్న, మంచి ఉపాధ్యాయులు రావడానికి అవకాశం పెరుగుతుందన్నారు. పాఠశాల విద్య నూతన విద్యా విధానంతో మళ్ళీ కొంచెం ఆశాజనకంగానే కనబడుతోందనీ వివరించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తనని తాను మలుచుకునే వారే మంచి ఉపాధ్యాయులని అభిప్రాయపడ్డారు.

వేగంగా పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం విద్యారంగంలో కూడా చొచ్చుకు పోయిందన్నారు. ఇది కంప్యూటర్ యుగమని ఇప్పుడు ప్రతి పాఠశాలలో కంప్యూటర్లు ఒక భాగమని చెప్పారు. శాస్త్రీయంగా చూస్తే ప్రాథమిక స్థాయిలో కంప్యూటర్ల వల్ల నష్టమే గాని, లాభం పెద్దగా లేదన్నారు. టెక్నాలజీని రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదన్నారు. జాగ్రత్తగా వాడితే మంచిదే కానీ, ఉపాధ్యా యులు కూడా టెక్నాలజీని ఒడిసి పట్టుకోవాలన్నారు. టీచర్ తనని తాను టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకోగలిగితే కొంతవరకు మంచిదే అన్నారు. 21 వ శతాబ్దపు ఉపాధ్యాయుడు ఎలా ఉండాలన్న ప్రశ్నకు జవా బిచ్చారు. "సాంకేతిక పరిజ్ఞానం సమకాలీన ఉపాధ్యాయులను పరిజ్ఞానాన్ని అందించే భాండాగారం కాకుండా, 21వ శతాబ్దపు నైపుణ్యాల వైపునకు పిల్లలను నడిపించే మార్గదర్శకులుగా మార్చేసింది" అన్నారు.

ఈ శతాబ్దపు ఉపాధ్యాయుడికి కావా ల్సిన అర్హతలు చాలా ఉండే అవకాశం ఉందన్నారు. "నీతివంతమైన, బాధ్యతాయుతమైన, తెలివైన, భావి నాయకులను ప్రభావితం చేయగలిగిన నేర్పు కలిగి, అనంతమైన ఓర్పు సహానుభూతి, నిరంతరం నేర్చుకోవాలన్న తపన, అనంతమైన శక్తి, వినోదంతో కూడిన మార్గనిర్దేశకత్వం" అవసరమన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి ఉపాధ్యాయుడు 21వ శతాబ్దపు ఉపాధ్యాయుడికి ఉండవలసిన లక్షణాలను పెంపొందించే దిశగా, వడివడిగా అడుగులు వేయవలసిన అవసరం ఉందన్నారు.

# వరదల ప్రభావంతో పెదకూరపాడు నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్






**పెదకూరపాడు, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్న మద్దూరు బ్రిడ్జి వద్ద రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపిస్తున్న పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్. నియోజకవర్గ వ్యాప్తంగా వరద తీవ్రతకు దెబ్బతిన్న రోడ్డును పరిశీలించి వెంటనే మరమత్తులు చేయించాలని స్థానిక నాయకులను ఆదేశించిన ఎమ్మెల్యే.

వెంటనే స్పందించిన స్థానిక నాయకుల సహకారంతో రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేశారు ప్రజలు ఇబ్బందులు గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపించడంతో కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.

# సిపిఐ లో చేరిన సిపిఎం నేత నిమ్మగడ్డ నరసింహ



**నూజివీడు , సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** నూజివీడు మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంకు చెందిన సిపిఎం మండల కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ గురువారం సిపిఐ పార్టీలో చేరారు. నూజివీడు పట్టణంలోని అమర్ భవన్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, చలసాని వెంకట రామారావు లు మెడలో కండువా వేసి నిమ్మ గడ్డ నరసింహ ను సిపిఐ లోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నిమ్మగడ్డ నరసింహకు సూచించారు. కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలు నిత్యం దోపిడీకి గురవుతున్నాయని వారి తరఫున పోరాడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల బలోపేతానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జీ తెలుగు వినాయక చవితి మెగా సంబరం ఆర్.ఆర్.ఆర్ గణేశా..

### ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ఆర్.ఆర్.ఆర్




**అమరావతి, 5 సెప్టెంబర్ 2024:** ఫిక్షన్, నాన్-ఫిక్షన్ షోలతో నిరంతం తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. పండుగల వేళ రెట్టింపు వినోదంతో అలరించే జీ తెలుగు ఈ వినాయక చవితికి మరో సరికొత్త కార్యక్రమాన్ని అందించేందుకు సిద్ధమైంది. అలనాటి తారలు రాధ, రాధిక ముఖ్య అతిథులుగా సందడి చేసిన జీ తెలుగు మెగా సంబరం ఆర్.ఆర్.ఆర్ గణేశా. మీ అభిమాన నటీనటులు, ముఖ్య అతిథుల సమక్షం లో అంగరంగవైభవంగా జరిగిన వినాయక చవితి వేడుక ఆర్.ఆర్.ఆర్ గణేశా ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ తెలుగులో, తప్పక చూడండి!జీ తెలుగు నటీనటులు అందరూ కలిసి ఈ వినాయక చవితిని ప్రత్యేకంగా జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ సీని యర్ హీరోయిన్స్ రాధ, రాధిక ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రాధ, రాధిక గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వేడుక ఆద్యంతం మనసును హత్తుకునే ప్రదర్శనలు, కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో సరదాగా సాగింది. డైలాగ్ వార్తో మొదలైన రాధ, రాధికల జట్ల మధ్య పోటీ అంత్యాక్షరీతో మరింత సబంరంగా కొనసాగింది. ఆటపాటలతో పాటు, ఆకట్టుకునే స్కిట్‌తో డ్రామా జూనియర్స్ పిల్లల ప్రదర్శన ప్రేక్షకులను అలరిస్తుంది. అంతేకాదు, జీ తెలుగు పాపులర్ రియాలిటీ షో 'బ్రతుకు జట్కా బండి'ని ఈ వేదికపై మరోసారి ప్రేక్షకులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాధ, రాధిక ఒక జంట మధ్య సమస్యను పరిష్కరించ డానికి ప్రయత్నిస్తారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అంశాలను ప్రతిబింబిస్తూ, జీ తెలుగు నారి శక్తిగా దీప్తి మన్నె మహిళలకు ఆత్మరక్షణ పాఠాలు నేర్పిస్తుంది.

## ఉపాధ్యాయుల దినోత్సవం రోజున తన గురుభక్తిని చాటుకున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**పెదకూరపాడు, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):**ఉపాధ్యాయుల దినోత్సవం రోజున తన గురుభక్తిని చాటుకున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే అనంతరం వారి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే.తాను చదువుకున్న పెదవడ్లపూడి ఎటిపియం పాఠశాల మ్యాథ్స్ టీచర్ సెల్వరాజ్,సైన్స్ టీచర్ మహ్మద్ జక్రయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు గోలి శవరయ్య ను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే.తాను ఈ స్థితికి రావడానికి గురువులే కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.తాము చదువు చెప్పిన విద్యార్థి ఉన్నత స్థితికి ఎదగడం పై హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు.

# గొల్లపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**నూజివీడు, సెప్టెంబర్ 5(ఆంధ్రపత్రిక ):** అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా భోధించడం జరిగినది. ఉదయం నుంచి అన్నీ పిరియడ్స్ తీసుకొని విద్యార్థులుకు భోదించడం, చదివించడం, రాయించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాధికా రాణి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ప్రతి సంవత్సరము ఉపాధ్యాయదినోత్సవముగా జరుపుకుంటామని తెలిపారు. విద్యార్థుల జీవితాలలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. భారతదేశం యొక్క రెండవ రాష్ట్రపతిగా పనిచేశారు. 1888 సెప్టెంబర్ 5 న జన్మించడం జరిగినది. గొప్ప ఉపాధ్యాయుడు, రాజకీయవేత్త, రచయిత, తత్వవేత్త. భారతరత్న కూడా సాధించడం విశేషం. 1962 లో ఉపాధ్యాయ దినోత్సవ సాంప్రదాయం వచ్చినది. యునెస్కో 1994 లో ఉపాధ్యాయదినోత్సముగా ప్రకటించినది అని తెలియచేశారు. ప్రధానోపాధ్యాయినిగా దేవిశ్రీ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులుగా శ్రీజ, చరిష్మా, వర్షిని ,హర్ష, రామచైతన్య, షాహిద్, మణికంఠ ,రవీంద్ర, హేమలత, సువర్ణ రాజు, సమీర ,భావన ,శ్యాంకుమార్, స్రవంతి, సుప్రియ ,రేష్మ ప్రియ, ప్రవీణ్, తులసి, చందన, ధనుశ్రీ, రామకోటేశ్వరరావు పాత్రలను పోషించారు. పాత్రలను పోషించిన విద్యా విద్యార్థులకు సీనియర్ సోషల్ ఉపాధ్యాయులు పుల్లారావు బహుమతులు స్పాన్సర్స్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల మానసిక ఎదుగుదలకు పోషకాహారం అందించాలి



**సంతమాగులూరు సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** పిల్లల శరీర మానసిక ఎదుగుదలకు పోష కాహారం అందించాలని సంతమాగులూరు ఐసిడిసి ప్రాజెక్టు సిడిపిఓ సుధా అన్నారు.మండలంలోని మట్టిన వారి పాలెం గ్రామ ంలో అంగన్వాడి కేంద్రంలో పోషక పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువగా బరువు ఉన్న పిల్లలకు పోష కాహారం అందించాలని సూచించారు. సూపర్వైజర్ ప్రమీల, అంగన్వాడి టీచర్లు, బాలింతలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం శ్రీరాం తాతయ్య

## వరద ప్రాంతాల్లో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య విస్తృత పర్యటన



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** గడిచిన ఇన్ని సంవత్స రాలలో ఇలాంటి విపత్తును ఎన్నడూ చూడ లేదని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, తక్కెళ్ళపాడు గ్రామంలో పాలేరు వరద వల్ల నష్టపోయిన గృహాలను, వ్యవసాయ భూములను తాతయ్య రైతులు, అధికారులు, ప్రజలతో కలిసి పరిశీలించారు. పాలేటి నది సమీపంలో ఉన్న గ్రామాన్ని వరద ముంచేత్తినట్లు ప్రజలు తాతయ్య దృష్టికి తీసుకొచ్చారు. తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన పాలేటి ఒడ్డున ఏర్పాటుచేసిన సుమారు 100 మోటార్లు వరదకు కొట్టుకొని పోయినట్లు తెలిపారు. అదేవిధంగా పాలేటి నదిని ఆనుకొని ఉన్న వ్యవసాయ భూములు అన్నీ వరదకి ఇసుక, మట్టి వంటివి మాటేసినట్లు దీంతో రైతులు తీవ్ర నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని రహదారులు, గృహాలు పూర్తిగా ధ్వంసం అయినట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా విద్యుత్ శాఖ సంబంధించిన స్తంభాలు పూర్తిగా వరదగా కొట్టుకోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడినట్లు రైతులు ఆయనకి వివరించారు. పాలేటి వరద వల్ల నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని వారికి ఆయన హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఒక్కరి వివరాలను సేకరించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రజలకు వివరించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం మీదుగా వెళ్లే పాలేరు మునేరు నదులు వల్ల నష్టపోయిన వ్యవసాయ భూములు, రహదారులు, గ్రామాలు వంటి వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలాగా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, నియోజక వర్గ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు కానూరి కిషోర్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు యానాల గోపీచంద్, సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాస రావు, ఆదిమల్ల వెంకన్న, వక్కంతుల రాజేంద్రప్రసాద్, చిలుకూరి రంగా, ఆదిమల్ల కృపారావు, వీర్ల లక్ష్మీపతి, కాంపాటి ఎల్లయ్య, ధారావతు వస్రం, బాణవతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయులు

## - వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు



**గుంటూరు , సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** మాజీ రాష్ట్రపతి కీ!శే! డా. సర్వేపల్లి రాధా కృష్ణన్ ప్రముఖ భారతీయ తత్వవేత్తగా, ఆదర్శ మైన ఆచార్యులుగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా చేసిన సేవలను జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కొనియాడారు. అవగాహన ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన 63వ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం అవగాహన కార్యదర్శి కొండ శివరామిరెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 1962 సెప్టెంబర్ 5 నుండి దేశవ్యాప్తంగా సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆంధ్ర యూనివర్సిటీ కి రెండవ వైస్ ఛాన్స్ లర్ గా బెనారస్ హిందూ యూనివర్సిటీ నాలుగవ వైస్ చాన్స్ లర్ గా పని చేశారన్నారు. ఆక్స్ఫర్డ్ , హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో తత్వ శాస్త్రాలు బోధించారన్నారు. 1931లో సర్ బిరుదును, 1961లో జర్మనీ శాంతి బహుమతిని, 1954లో భారతరత్న పురస్కారాలను పొందిన మహనీయులన్నారు. 1946లో భారత రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా, 1949లో సోవియట్ యూనియన్ కు రెండవ రాయబారిగా కృషిచేసి అందరి మన్నలను పొందినారన్నారు. భారతదేశం అక్షరాస్యతలో ప్రపంచంలో 120వ స్థానంలో ఉందని ప్రపంచంలో ఉన్న ప్రతిష్ఠాత్మకమైన 100 విద్యా సంస్థల లో భారత్ లో ఒక్క సంస్థ కూడా లేకపోవటం దురదృష్టకరమన్నారు. మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా నేడు ప్రపంచ దాతృత్వ దినోత్సవం జరుపుకుంటున్నామని అసమానతలు గణనీయంగా ఉన్న భారతదేశంలో మానవత్వం ,ధాతృత్వం గణనీయంగా పెరగాలని ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమానికి ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 63వ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసిన పాముల రెడ్డిని, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ముప్పాల్ల ప్రసాద్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవగాహన నేతలు సదాశివన్, ఐ.చంద్రయ్య, సింగరయ్య అవధానుల హరి, కే.రాజన్న ప్రసంగించారు.

## ఆపదలో చేయూత విజ్ఞాన్ స్కూల్ స్టాఫ్

# నిత్యవసర సరుకులు అందజేత




**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** జగ్గయ్యపేట లో నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వరద ప్రభావానికి గురైన రెడ్డి నాయక్ తండ గ్రామంలో స్థానిక విజ్ఞాన్ స్కూల్ స్టాఫ్ సందర్శించి స్కూల్ యాజమాన్యం సహకారంతో తయారు చేయబడిన నిత్యావసర సరుకులను ఒక కిట్ గా తయారు చేసి వరద ముంపునకు గురైన గృహాలను సందర్శించి గృహానికో కిట్ పంపిణీ చేయటం జరిగింది. బియ్యం, కందిపప్పు, పంచదార, టీ ఫోడీ, ఉప్మారవ్వ, సన్ఫవర్ నూనె ప్యాకెట్, చింతపండు, సబ్బు లు, బట్టలు సబ్బులు , మస్కిటో కాయిల్స్, కొబ్బరి నూనె తదితర సరుకులతో కుడిన కిట్ ఇవ్వడం జరిగింది. ఆపదలో ఆదుకున్న విజ్ఞాన్ స్కూల్ వారి యాజమాన్యం నకు మరియు స్కూల్ స్టాఫ్కు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# వరద బాధితులకు అండగా శివశక్తి



**వినుకొండ ,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** విజయవాడ వరద ముంపు బాధితులకు అండగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ నిలిచింది. వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సూచన మేరకు ఆయన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి సహకారంతో వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యములో విజయవాడ నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు.

# వరద బాధితుల సహాయకార్యక్రమాల్లో రాళ్ళపూడి మాధవ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 5, (ఆంధ్రపత్రిక):** వరద బాధితులకు ఆదుకునే కార్యక్రమాల్లో తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు రాళ్లపూడి మాధవ, తెలుగుదేశం నాయకులు చురుకుగా పాల్గొంటున్నారు. నడుంలోతు నీళ్లలో కూడా మాధవ, ఆయన సహచరులు వరద ప్రాంతాల్లోకి వెళ్లి వరద బాధితులకు ఆహార పొట్లాల, మంచినీరు, బిర్యానీ ప్యాకెట్లు,బిస్కెట్లు పంపిణీ చేసారు. యువకుడైన మాధవ ఇప్పటికే తన తల్లిపేరిట అమ్మసేవ ఛారిటబుల్ ట్రస్ట్ను ఏర్పాటుచేసి ప్రజలకు సహాయసహకారాలు అందచేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం మాధవ మాట్లాడుతు బుడమేరు వరద కనీవినీఎరుగని రీతిలో లక్షలాదిమంది ప్రజలను కష్టాలపాలు చేసిందని ఆవేదన వ్యక్తంచేసారు. తెలుగుదేశం ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో తాను, తమ బృందం వరద బాధితుల సహాయకార్యక్రమాల్లో నిత్యం పాల్గొంటున్నామని చెప్పారు.

# కప్పలదొడ్డి గ్రామంలో జాతీయ పోషణ మాసోత్సవాలు



**గూడూరు, సెప్టెంబర్ 5, (ఆంధ్రపత్రిక):** గూడూరు మండలం కప్పల దొడ్డి గ్రామంలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలలో ఈనెల ఒకటో తారీకు నుంచి సెప్టెంబర్ 30వ తారీఖు వరకు జరుగు జాతీయ పోషణ మాసోత్సవాలు లో భాగంగా ఈరోజు గ్రామములో ఉన్న అంగన్వాడీలో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ యక్కల మాధవి మరియు ఎంపీటీసీ పేరిశెట్టి తేజోవతి అంగన్వాడి సిబ్బంది స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్, సచివాలయ సిబ్బంది ,పిల్లలు, గర్భిణీలు ,బాలింతల సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యం గ రక్తహీనత లోపాలు లేకుండా రోగనిరోధక శక్తి పెంపొందే విధంగా సుఖ ప్రసాదం జరిగే విధంగా తీసుకోవలసిన మనకు అందు బాటులో ఉన్న ఆకుకూరలు ,కాయకూరలు గుడ్లు పాలు ఆహారం తీసుకునే విధానం గురించి బాలింతలకు మరి గర్భిణీలకు వివరిస్తూ తల్లిపాలు యొక్క ఆవశ్యకతను అన్ని రకాల కాయగూరలు ఇవ్వవల సినదిగా సూచించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మచిలీపట్నం సిడిపిఓ కే గ్లోరీ గారు ఐసిడిఎస్ సూపర్వైజర్ వి యు ఉషశ్రీ మరియు కప్పలదొడ్డి గ్రామ ఎం.ఎల్.హెచ్.పి, ఏఎన్ఎం ఆశా వర్కర్ మరియు మహిళా పోలీస్ పాల్గొనడం జరిగింది .

## ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాలమేరకు అలవాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో

# 2000 వేల భోజన ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ విజయవాడలోని వరద బాధితులకు అందజేత



**ఏ. కొండూరు సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు తిరువూరు నియోజకవర్గ మాజీ ఏఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నం... జగదల్పూర్ జాతీయ రహదారిలోని మండల కేంద్రమైన ఎ. కొండూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనం ద్వారా 2000 వేల మందికి భోజన ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అందజేశారు. ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గ మాజీ ఏఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి వాసరావు వరద బాధితులకు రేయింబవుళ్లు కష్టపడుతూ బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలించి కావలసిన భోజన ప్యాకెట్లు పాల ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా దగ్గరుండి పరిశీలిస్తూ పంపిణీ కార్యక్రమంలో సహాయక చర్యలు చేపట్టడంలో వారి సేవలు మరువరానివని కొనియాడారు. ఆపదలో ఉన్న వరద ముంపు ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండండి అంటూ భరోసా కల్పిస్తున్నారు.

ఎన్డీయే కూటమి నాయకులందరూ విజయవాడలో బసచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తూ వరద బాధితులకు పునరావాస కేంద్రాలకు తరలిస్తూ వైద్య సౌకర్యంతో పాటుమౌలిక సదుపాయాలు అందిస్తూ బాధితుల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాస రావు తెలుగు దేశం పార్టీ నాయకులు పిన్నమనేని శ్రీనివాసరావు బెజవాడ శంకర్ పిట్టా చైతన్య భీమా నాయక్ పీక్లా నాయక్ మాజీ సర్పంచ్ చందు నాయక్ పాకిన చెన్నారావు ముతకరాటపు గోపి హరిబాబు గోగులమూడి ప్రసాదరెడ్డి షేక్ ఆదం షరీఫ్ ఎస్సై చల్లా కృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేటలో గంజాయి పట్టి వేత ముగ్గురు ఆరెస్ట్

## జగ్గయ్యపేట ఎస్సై బిఈ.వెంకటేశ్వరరావు



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, విజయవాడ సిటీ కమిషనర్ శ్రీ రాజ శేఖర్ బాబు ఐ.పీ.ఎస్ ఉత్తర్వుల ప్రకారం విజయవాడ రూరల్ డి.సి.పి మహేశ్వర రాజు ఆదేశాల ప్రకారం నందిగామ ఏసిపి డాక్టర్ బి.రవికిరణ్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వంటి మత్తుపదార్థములు అరికట్టు టకు గాను ప్రత్యేకమైన టీం లను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి ది.04.09.2024వ తేదీన సాయంత్రం జగ్గయ్య పేట ఎస్సై బిఈ.వెంకటేశ్వరరావుకి రాబడిన సమా చారం మేర కు జగ్గయ్యపేటలోని రంగుబజార్ నందు గల ఒక ఇంటిలో వచ్చిన సమాచారం మేరకు ఆకస్మిక దాడినీ నిర్వహించి సుర వరపు శివకుమార్ఏగణ,S/o.ఉమా మహేశ్వరరావు, A/24yrs, కాపు, రంగు బజార్,జగ్గయ్యపేట అను అతనని మరి యొక ఇద్దరిని పట్టుకుని స్థానిక డిప్యూటీ తహసీల్దార్ సమ క్షంలో వారి ని విచారించి శివకుమార్ వద్ద నుండి 600 గ్రాముల గంజా యిని స్వాధీనం చేసుకునీ పై ముగ్గురిని అరెస్ట్ చేయడం జరిగినది మిగిలిన వారి పాత్రలపై విచారణ ప్రారంభించడం అయినది.

# అందత్వంతో బాధపడుతున్న వారికి నేత్రదానం చేయడం ద్వారా చూపు కల్పించవచ్చు

## నేత్రదానం పక్షోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఆదిత్య తదితరులు






**పెదకూరపాడు,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):**అందత్వంతో బాధ పడుతున్న వారికి నేత్రదానం చేయడం ద్వారా చూపు కల్పించవచ్చని 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వీర్నాల ఆదిత్య అన్నారు.39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని జన చైతన్య సమితి ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను గురువారం పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు ఆస్పత్రిలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య మాట్లాడుతూ కొన్ని వేల మంది కంటి చూపు లేక చీకటిలో ఉండిపోతున్నారని వారందరికీ వెలుగులు ప్రసాదించాలంటే మరణానంతరం ప్రతి ఒక్కరు నేత్రదానం చేసి కంటి చూపు ప్రసాదించాలని కోరారు.జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. జన జనచైతన్య సమితి నిర్వాహకులు షేక్ లియాఖత్ ఆలీ మాట్లాడుతూ నేత్రదానం మనిషి మరణాంతరం మరో ఇద్దరికి చూపునిస్తుందని కేవలం కంటిలోని కార్నియా పురాణం మాత్రమే మరణాంతరం సేకరిస్తారని అన్నారు.ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,ఆరోగ్య సిబ్బంది ధనలక్ష్మి , విజయ చైతన్య ,హాఫీజియ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# వరద బాధితులకు ఆకుల శ్రీనివాస్ నిర్విరామ సాయం

## నిత్యం వరద ప్రాంతాల్లో ఆహారం అందిస్తున్న ఆకుల కుటుంబసభ్యులు





**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 5, (ఆంధ్రపత్రిక):** గత ఐదు రోజులుగా బుడమేరు వరదలో చిక్కుకున్న వరద బాధితులకు గురువారం ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ , ఆయన కుటుంబ సభ్యులు అవసరమైన ఆహార పదార్థాలను అందజేశారు. వైయస్సార్ కాలనీ , జక్కంపూడి గ్రామ ప్రాంతం, ఊర్మిళ నగర్, రెడ్డి కాలనీ, ఏకలవ్య నగర్, జోజి నగర్, కబేళా సెంటర్, రామరాజ్యనగర్ తదితర ప్రాంతాల్లోని వారికి ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు నిత్య అవసరాలైన భోజనం ప్యాకెట్లు ,మంచినీళ్లు, పాలు, బిస్కెట్లు తదితర ఆహార పదార్థాలను తీసుకెళ్లి అందజేశారు. గత అయిదురోజులుగా ప్రతినిత్యం వరద ప్రాంతాల్లో ట్రాక్టర్లతో ఆహార పదార్థాలను తీసుకెళ్లి బాధితులకు ఆకుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు అందజేస్తూ వస్తున్నారు. భారీ వరదతో సతమతమవుతున్న వరద బాధితులను ఆదుకోవడం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆకుల శ్రీనివాస్ కుమార్, ఆయన తనయులు ఆకుల విజయ్ కుమార్, డాక్టర్ ఆకుల రాజ్ కుమార్, తదితర కుటుంబ సభ్యులకు వరద బాధితులు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ నగరంపై బుడమేరు వరద నీరు పెను ప్రభావం చూపిం దని ,కొన్ని వేల కుటుంబాలు వరద తాకిరికి గురై అష్ట కష్టాలు పడుతుండడం తన మనసును ఎంతో బాధించిందని చెప్పారు. వరద బాధితులను ఆదుకునేందుకు వదాన్యులైన దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వరద బాధితులకు తమ తోచిన సహాయ సహకారాలు అందజేయాలని ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు.

తన కుమారులు , బంధువులు ట్రాక్టర్లలో ఆహార పదార్థాలను తీసుకెళ్లి వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు ఆహార పదార్థాలను అంద జేస్తున్నట్లు వివరించారు. వరద బాధితులకు ఆహారం పంపిణీ కార్యక్రమంలో ఆకుల దినేష్ కుమార్, ఆకుల విజయ్ కుమార్, ఆకుల రాజ్ కుమార్, పులి కార్తీక్, ఆత్మూరి సూర్య , ఫిరోజ్ ఖాన్ ,భాషా ,ఖాజా, రవీంద్ర, ఫణీంద్ర, బిల్లా సుబ్బారావు, వినయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా జరిగిన గురుపూజోత్సవ వేడుకలు



**బంటుమిల్లి, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జగన్ మోహన్ రావు సారధ్యంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మొదట ప్రిన్సిపాల్ డా.జగన్మోహన రావు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్ప మాల వేసి నివాళులర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విధానాన్ని తెలియజేస్తూ, కష్టపడి వచ్చిన విధానాలతో పాటుగా క్రమశిక్షణతో దీక్షతో ఉన్నత ఉన్నత స్థితికి ఎదిగిన వైనాన్ని ప్రిన్సిపాల్ జగన్మోహనరెడ్డి రావు విద్యార్థిని విద్యార్థులకు కళ్ళ కట్టినట్టుగా తెలియచెప్పారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందాన్ని ఎంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి. దేవజయరాజు, డాక్టర్ జి బి ఆనంద్ కుమార్, జహీదాబేగం, డా. సత్యరాజేష్, జ్యోత్స్న, సుజాత,చలం ప్రసాద్, రత్న మొదలైన వారితో పాటుగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు . అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమ గురువుల పట్ల ఉన్న ప్రత్యేకమైన భావాన్ని తమ సందేశాల ద్వారా వినిపించారు

# సీఎం పిలుపుమేరకు బుద్దా వెంకన్న విరాళం



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 5, (ఆంధ్రపత్రిక):** వరద బాధితుల సహాయార్థం తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గురువారం కలెక్టరేట్ ఆఫీస్ వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ ,విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని ఆధ్వర్యంలో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కు వరద బాధితులు సహాయార్థం అయిదు లక్షల రూపాయలు చెక్ ను ముఖ్యమంత్రి సహాయక నిధికి తెలుగుదేశం మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ,విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టిఎన్టియుసి గౌరవ అధ్యక్షులు కాంగ్రేగుల రవీంద్ర అందచేసారు.

# వరద బాధితులకు కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి సాయం



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 5, (ఆంధ్ర పత్రిక):** వరద ప్రభావితప్రాంతమైన 40వ డివిజన్ పరిధిలోని పలువురికి స్థానిక 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి పాలు, మంచినీళ్లు సరఫరాచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వరద ప్రాంతాల్లోని ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో 40 వ డివిజన్ కరకట్ట మరియు చర్చి రోడ్డులో పాలు , మంచినీరు స్థానికులకు అందచేసామని చెప్పారు. బాధితులను దాతలు ఉదారంగా ఆదుకోవాలని ఆయన కోరారు.






విజయవాడలో భారీ వరదల కారణంగా బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొనడంతో దెబ్బతిన్న గేట్లకు మరమత్తులు చేస్తున్న కార్మికులు...







వరద తగ్గటంతో బయటకు వస్తున్న సింగ్ నగర్ వాసులు..





ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్







వరద తగ్గిన తరువాత ఇళ్లను శుభ్రపరుస్తున్న కార్మికులు..




వరద తగ్గుముఖం పట్టడంతో.. ప్రభుత్వం ఇచ్చే నిత్యావసర సరుకులు తీసుకుంటున్న ప్రజలు...

# సత్యవేడు ఎమ్మెల్యేకు షాక్

(మొదటిపేజీ తరువాయి)

ఆదిమూలంను తెలుగుదేశం పార్టీ సస్పెండ్ చేసింది. ఈ మేరకు టీడీపీ హైకమాండ్ ప్రకటన విడుదల చేసింది. 'వివిధ మాధ్యమాలలో సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఒక మహిళను లైంగికంగా వేధించారని వస్తున్న ఆరోపణలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా పరిగణిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది' అని టీడీపీ ప్రధాన కార్యాలయం నుంచి ప్రకటన విడుదలయ్యింది. కాగా.. సస్పెన్షన్ తరువాత వివరణ తీసుకోవాలని హైకమాండ్ నిర్ణయించింది. ఆరోపణలు తీవ్రత దృష్ట్యా ముందు సస్పెండ్ చేసి తరువాత వివరణ తీసుకోవాలని హైకమాండ్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. గురువారం ఉదయం నుంచి ఆదిమూలం వ్యవహారానికి సంబంధించి పెద్ద ఎత్తున కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీనియర్ నేతలు, అధికారులు.. సీఎం నారా చంద్రబాబుకు తెలియజేయగా ఆయన సీరియస్‌గా తీసుకున్నారు. కఠిన చర్యలు తీసుకోవాలని.. మరోసారి ఇలాంటి తప్పుడు పనులు చేయడానికి భయపడేలా ఆ చర్యలు ఉండాలని ఆదేశించారు. దీంతో.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రధాన కార్యాలయం నుంచి గంటల వ్యవధిలోనే ప్రకటన వచ్చేసింది. ఈ సస్పెన్షన్‌తో తప్పు చేస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుందని గట్టిగా హైకమాండ్ వార్నింగ్ ఇచ్చినట్లు అయ్యింది. సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై.. పార్టీకి చెందిన మహిళ కార్యకర్త లైంగిక వేధింపులు ఆరోపణలు చేసింది. కొన్ని ప్రైవేటు వీడియోలను సైతం బాధితురాలు రిలీజ్ చేసింది.

# వివరాలు సమర్పించేందుకు సమయం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాదంబరీపై ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో ఇప్పటివరకు సీజ్ చేసిన మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలను నిందితురాలికి తిరిగి ఇవ్వకుండా భద్రపరిచేలా ఆదేశించాలని కోరుతూ కుక్కల విద్యాసాగర్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఈ కేసుపై మీడియాలో డిబెట్లు జరపకుండా నిలువరించాలని కోరారు. ఇబ్రహీం పట్నం ఠాణాలో నమోదు చేసిన కేసుకు సమాంతరంగా ఇదే వ్యవహారంపై మరో అధికారితో దర్యాప్తు చేయకుండా అడ్డుకోవాలన్నారు. ఈ కేసులో పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆధారాలను భద్రపరిచేలా ఆదేశించాలని కోరారు. పోలీసుల తరపున ఏజీ దమ్మాల పాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ వ్యాజ్యంలో వినతి అస్పష్టంగా ఉందన్నారు. ఈ వ్యాజ్యం మొదటిసారి విచారణకు వచ్చిందని, వివరాలు సమర్పించేందుకు సమయం కావాలన్నారు. అధికారుల ఒదరూ ప్రస్తుతం వరద సహాయ చర్యల్లో ఉన్నారన్నారు. అందుకు అంగీకరించిన న్యాయ మూర్తి.. విచారణను ఈ నెల 11కు వాయిదా వేశారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు..

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు చేపట్టాయి. లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, తలశిల రఘురాం, జోగి రమేష్ కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను పోలీసులు పంపించడం జరిగింది. వైసీపీ రాష్ట్ర యువత అధ్యక్షులు పానుగంటి చైతన్య కోసం వేట సాగిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే చైతన్య పరారయ్యాడు. ఇప్పటికే మాజీ ఎంపీ నందిగాం సురేష్, విజయవాడ నగర వైసీపీ నేత అవుతు శ్రీనివాస రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మిగిలిన నిందితుల్లో ఆందోళన ప్రారంభమైంది. మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో పెట్టి మరీ పోలీసులు విచారిస్తున్నారు. జోగి రమేష్, దేవినేని అవినాష్, అప్పిరెడ్డి, రఘురా మ్‌లు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి మరీ పరారయ్యారు. ఇందులో కొందరి ఆచూకీని పోలీసులు కనిపె ట్టినట్టుగా సమాచారం. చంద్రబాబు నివాసంపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ కు కూడా నిన్న ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు తిరస్కరించింది. జోగి కూడా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యారు. జోగి కోసం కూడా ప్రత్యేక బృందాలు అన్వేషణ సాగిస్తున్నాయి. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్, అప్పిరెడ్డి, నందిగాం సురేష్, తలశిల రఘురామ్ సహా మరో 14 మంది నిందితులుగా ఉన్నారు. వీరంతా తమను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే ప్రసక్తే లేదని ఏపీ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో మంగళగిరి రూరల్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేయడం జరిగింది. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నందిగం సురేష్‌పై కేసు నమోదు చేయడం జరిగింది. అయితే ఇప్పటి వరకూ ఆయన పరారీలో ఉన్నారు. సురేష్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. హైదరాబాద్ నుంచి పారిపోయేం దుకు సురేష్ ప్రయత్నం చేస్తున్నారు. సమాచారం అందుకుని హైదరాబాద్‌కు వెళ్లి పోలీస్ ప్రత్యేక బృందాలు అరెస్ట్ చేశాయి. సురేష్‌ను గుంటూరు జిల్లాకు పోలీసులు తరలిస్తున్నారు. ముందుగా ఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. ఆ తర్వాత కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టనున్నారు.

# నేటి నుంచి నిత్యావసరాలు పంపిణీ..

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నామన్నారు. 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార, రెండు కేజీల ఉల్లిపాయలు, రెండు కేజీల బంగాళదుంపలు, లీటరు వంటనూనెతో కూడిన కిట్‌ను బాధితులకు అందజేయనున్నట్టు చెప్పారు. గురువారం నుంచి వరద ప్రాంతాల్లో సబ్సిడీ ధరలపై కూరగాయల విక్రయాలు మొదల య్యాయన్నారు. 2 లక్షల కుటుంబాలకు నిత్యావసరాల కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ-పోస్ మిషన్ ద్వారా సరకుల పంపిణీ జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డు ద్వారా లేదా బయోమెట్రిక్ ఆధారంగా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. గ్యాస్ కంపెనీలు కూడా సర్వీస్ చేసేందుకు ముందుకు వచ్చాయని, ముంపు ప్రాంతాల్లో 12 సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారని వెల్లడించారు.

# బుడమేరు గండ్లను పరిశీలించిన కేంద్రమంత్రి



(మొదటిపేజీ తరువాయి)

జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్.. కేంద్ర మంత్రికి వివరించారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించనున్నారు. అనంతరం జక్కంపూడి కాలనీ మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్డీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్లి పరిశీలించనున్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి తిలకించనున్నారు. గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే సుజనాచౌదరి తదితరులు కేంద్రమంత్రికి స్వాగతం పలికారు.

# ముమ్మరంగా సహాయక చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

పారిశుద్ధ్య సిబ్బంది పలు చోట్ల బురదను తొలగిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి 113 ఫైరింజన్లు విజయవాడకు చేరుకున్నాయి. ఇప్పటికే 50 ఫైరింజన్ల ద్వారా సిబ్బంది ఇళ్లలోని మట్టిని తొలగి స్తున్నారు. 54వ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను మంత్రి సవిత పర్యవేక్షించారు. విజయవాడలోని మొత్తం 32 డివిజన్లలో పలు ప్రాంతాలు ముంపునకు గురైనట్లు అధికారులు గుర్తించారు. పైపులైన్ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని తాగొద్దని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. విజయవాడలోని 32 డివిజన్లతో పాటు సమీప 5 గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ 200 రకాల మందులు అందు బాటులో ఉంచారు. వరద ప్రభావిత ప్రాంతం అజిత్‌సింగ్ నగర్‌లో ఆర్టీసీ ఉచిత బస్సులు అందుబా టులో ఉంచారు. ఇక్కడి నుంచి విజయవాడలోని పలు ప్రాంతాలకు 6 బస్సులు వెళ్తున్నాయి. మరోవైపు బుడమేరు వద్ద గండ్లు పూడ్చే పనిలో జలవనరుల శాఖ నిమగ్నమైంది. వర్షంలోనూ ఇక్కడ పనులు కొనసాగుతున్నాయి.

# సిక్కింలో రోడ్డు ప్రమాదం

**సిక్కిం,సెప్టెంబరు 5 :** సిక్కింలో రోడ్డు ప్రమాదం సంభవించింది. వాహనం అదుపుతప్పి 700 అడుగుల లోతున్న లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పో యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మీ సిబ్బంది పశ్చిమ బెంగాల్‌లోని పెడాంగ్ నుంచి సిక్కింలోని పాక్యోంగ్ వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. వీరు ప్రయాణిస్తున్న వాహనం అదుపు తప్పి సుమారు 700 నుంచి 800 అడుగుల లోతున్న లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. మృతి చెందిన వారంతా పశ్చిమ బెంగాల్‌లోని బినాగురికి చెందిన ఎన్‌రోట్ మిషన్ కమాండ్ విభాగానికి చెందిన వారుగా భారత ఆర్మీ అధికారులు తెలిపారు.

# వరదలతో దెబ్బతిన్న ఎపిని ఆదుకుంటాం

- రాష్ట్రానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన శివరాజ్ సింగ్
- సిఎం చంద్రబాబుతో కలసి అధికారులతో సమీక్ష
- వరదల పరిస్థితిని వివరించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక):** కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. గురువారం ఉదయం గన్నవరం చేరుకున్న కేంద్ర మంత్రి ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలతో పాటు వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్.. కేంద్ర మంత్రికి వివరించారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వెళ్లి వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. జక్కంపూడి కాలనీ, మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్డీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్లి పరిశీలించారు. అనంతరం విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి శివరాజ్‌సింగ్ చౌహాన్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి త్వరగా సాయం అందేలా చూస్తామన్నారు. ప్రకాశం బ్యారేజీ పటిష్టతపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా, నిపుణులతో చర్చిస్తాం. బుడమేరు సమీపంలో అక్రమ మైనింగ్ జరపడం వల్ల కూడా ఇబ్బందులు వస్తున్నాయని తెలిసింది. గతంలో ఎన్నడూ ఎరగని జల ప్రళయాన్ని విజయవాడ చవి చూసింది. డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు అందించడం దేశంలోనే తొలిసారి. కృష్ణా, బుడమేరు రెండూ పొంగాయి. సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌నే సెక్రటేరియట్‌గా చేసుకు న్నారు. సీఎం, ఆయన బృందం 24 గంటలూ పనిచేస్తున్నారు. ఇంతటి జలప్రళయం సంభవించినా మృతుల సంఖ్య తగ్గించగలిగారు. ఐఏఎస్ అధికారులకు పూర్తి స్థాయిలో బాధ్యతలు అప్పగించారు. వరద సాయంపై బాధితులు సంతృప్తితో ఉన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. ఏపీ వరద పరిస్థితులపై ప్రధానికి వివరిస్తా. కేంద్ర కమిటీ నివేదిక చూశాక ఆర్థిక సాయం అందుతుంది. ప్రజలంతా ఐదురోజుల పాటు వరదనీటిలో ఉడిపోయారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీనీ పిలిపిస్తున్నాం అని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రకాశం బ్యారేజీకి 15లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినా తట్టుకునేలా ఆధునికీకరిం చాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా అధ్యయనం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గతంలో ఎన్నడూ చవి చూడనంత జల ప్రళయాన్ని విజయవాడ చవి చూసిందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.... వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితుల పట్ల ఏపీ ప్రభుత్వం స్పందించిన తీరు అభినంద నీయమని కొనియాడారు. బాధితులకు సహాయ చర్యలు వేగంగా అందుతున్నాయని తెలిపారు. వరద బాధితులకు ఆహారం, నీరు, పాలు వేగంగా అందిస్తున్నారని చెప్పారు. ఇంకా సహాయ చర్యలు కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయానా వరద ప్రాంతాల్లో పర్యటించడం గొప్ప విషయమని ప్రశంసించారు. అందరం కలిసి బాధితులను గ్టటెక్కించాలని అన్నారు. తాను వరద ప్రాంతాలను పరిశీలించానని శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. పరిస్థితులు అదుపులోకి రావడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయ చర్యల్లో పాల్గొంటు న్నారని శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. కృష్ణా నది, బుడమేరు పొంగిందని చెప్పారు. సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌నే సెక్రటేరియేట్ చేసుకున్నారని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో చంద్రబాబు అండ్ టీం 24 గంటలు పని చేసి బాధితులకు అండగా నిలిచారని అన్నారు. కేంద్రప్రభుత్వం ఏపీకి పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇంతటి జలప్రళయం సంభవించినా మృతులు సంఖ్యని తగ్గించగలిగారని శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యాఖ్యానించారు. ఐఏఎస్ అధికారులకు పూర్తి స్థాయిలో బాధ్యతలు అప్పగించారని తెలిపారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు అందించడం దేశంలోనే తొలిసారి అని వివరించారు. వరద సాయంపై బాధితులు సంతృప్తితో ఉన్నారని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని వివరించారు. ప్రకాశం బ్యారేజ్ 70 ఏళ్ల పురాతనమైందని తెలిపారు. మరింత వరద వచ్చినా...15 లక్షలు క్యూసెక్కుల వరద వచ్చినా తట్టుకునేలా ప్రకాశం బ్యారేజీని పటిష్టపరుస్తామని శివరాజ్ సింగ్ చౌహాన్ మాటిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఫసల్ బీమా యోజనా పథకాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. వరద నష్టం అంచనాపై క్లారిటీ రాగానే కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందిస్తామని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లా డుతూ... వాతావరణ మార్పుల వల్ల రెండు రోజుల్లో 40 సెంటి మీటర్లు వర్షపాతం ఈ ప్రాంతంలో పడిందన్నారు. బుడమేరు వద్ద పెద్ద ఎత్తున పైనుంచి నీరు వచ్చిందని తెలిపారు. 7 వేల నుంచి 10 వేల క్యుసిక్?లు కెపాసిటీ ఉన్న చోట 36 వేల క్యుసిక్?లు నీరు వచ్చిందని వివరించారు. ప్రకాశం బ్యారేజ్?ను మరింత పటిష్ఠం చేయడంతో పాటు బండ్?లు మరింత పటిష్ఠం చేయాలని ఆదేశించారు. ఇంట్లోని ప్రతి వస్తువు పాడై పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు మిలటరీ వచ్చి బ్రీచ్‌లను క్లోజ్ చేసే పనిలో సాయం చేస్తారని అన్నారు. కేంద్ర మంత్రి చౌహాన్ ఏరియల్ సర్వే చేపట్టారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. బుడమేరు గండ్లు పడిన ప్రాంతాన్ని కేంద్ర మంత్రి చూశారని అన్నారు. కృష్ణానదీ పరివాహక ప్రాంతమంతా వర్షాలు పడ్డాయని చెప్పారు బుడమేరు పొంగడంతో పలు కాలనీలు జలమయం అయ్యాయని అన్నారు. బుడమేరు వాగు ఆధునికీకరణ కోసం పనులు ప్రారంభిస్తే.. 2019లో వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తుచేశారు. 15 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునేలా ప్రకాశం బ్యారేజీని మరింత పటిష్టపరచాలని అన్నారు. కృష్ణా నదీ కరకట్టలను మరింత బలపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బుడమేరు గండ్లను పూడ్చేందుకు ఆర్మీ రంగంలోకి దిగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బుడమేరు ముంపును పరిశీలించిన చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

గురయ్యారు. ముంపుకు గురైన ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వివిధ రకాలుగా వరద బాధితులు ఆహారం, మంచి నీరు, మందులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పడవలు, హెలీకాప్టర్లు, డ్రోన్ల సాయంతో కాలనీల్లో బాధితులకు భోజనాన్ని సరఫరా చేస్తున్నారు. మరోవైపు బుడమేరు వరద నుంచి ఇప్పుడిప్పుడు బెజవాడ వాసులు కాస్త కోలుకుంటున్నారు. వరద తగ్గుముఖం పట్టడంతో బాధితులు ముంపు ప్రాంతాల్లో భారీ ఎత్తున సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. నిన్న ఉదయానికి నాటికి రెండు నుంచి మూడు అడుగుల మేర సింగ్‌నగర్ దూర ప్రాంతాల్లో వరద మట్టం తగ్గింది. దీంతో గత మూడు రోజులుగా బిక్కుబిక్కు మంటూ గడిపిన వరద బాధితులు బయటకు వచ్చేశారు. సింగ్‌నగర్ నుంచి దూరప్రాంతాలైన కండ్రిక, ఆంధప్రభ కాలనీ, రాజీవ్‌నగర్, ప్రకాష్‌నగర్, ఎల్‌బీఎస్ నగర్, రాధానగర్, డాబాకొట్లు సెంటర్, ఇందిరానాయక్ నగర్, పైపులరోడ్డు, తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా వరద బాధితులు సురక్షిత ప్రాంతాలకు పోటెత్తారు. కాగా... బాధి తుల తరలింపు తక్కువగా ఉండటం వల్ల అగ్నిమాపక శకటాలు తమ పనులు నిర్వహించలేకపోయాయి. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకుల పంపిన ట్రాక్టర్లు బాధితుల రాకపోకలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వరద నుంచి వచ్చే బాధితులు దాదాపుగా నాలుగు నుంచి పది కిలో మీటర్ల మేర నడుచుకుని రావటంతో వారికి స్వాంతన కలిగించేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆటోలు, లారీలు, మినీవ్యాన్‌లు, ట్రాక్టర్ల వంటివి పెద్ద సంఖ్యలో నడిపాయి. పైపులరోడ్డు, గొల్లపూడి, తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపించింది.

# మద్యం కుంభకోణం కేసు..

(మొదటిపేజీ తరువాయి)

చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. దీనిపై గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. సెప్టెంబరు 10న తీర్పు వెలువరించినున్నట్టు వెల్లడించింది. దీంతో ఢిల్లీ సీఎం మరికొన్ని రోజులు జైల్లోనే ఉండనున్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ఆయన తరపు న్యాయ వాది అభిషేక్ మను సింఘ్వి వాదిస్తూ.. సీబీఐ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "మద్యం విధానంపై కేసు నమోదు చేసిన తర్వాత రెండేళ్ల వరకు సీఎంను అరెస్టు చేయలేదు. ఎప్పుడైతే ఈడీ కేసులో బెయిల్ వచ్చిందో.. వెంటనే సీబీఐ 'ఇన్స్యూరెన్స్' అరెస్టుకు పాల్పడింది. అరెస్టుకు ముందు ఎలాంటి నోటీసులు కూడా పంపించలేదు" అని కోర్టుకు వివరించారు. ఈ వాదనల అనంతరం సీబీఐ తీరుపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కస్టడీలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేయాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలని, ఆ నిబంధన ఎందుకు పాటించలేదని ప్రశ్నించింది. మరోవైపు, కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను సీబీఐ వ్యతిరేకించింది. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన సెషన్స్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లారని సుప్రీం దృష్టికి తీసుకొచ్చింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, అంతకుముందే ఆయన సీబీఐ కేసులోనూ కేజ్రీవాల్ అరెస్టయ్యారు. జూన్ 27 నుంచి సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉన్నారు.

# తప్పు చేయకుంటే క్షమాపణలు ఎందుకు..

(మొదటిపేజీ తరువాయి)

26న కుప్పకూలిన ఈ విగ్రహాన్ని గతేడాది డిసెంబర్‌లో ప్రధాని మోదీ ప్రారంభించారు. గురువారం మహారాష్ట్రలోని సాంగ్లీలో జరిగిన పార్టీ కార్యక్రమంలో రాహుల్ ప్రసంగిస్తూ.. విగ్రహం నిర్మించిన కొద్ది నెలలకే కూలిపోయిందని దుయ్యబట్టారు. ఇది శివాజీ మహారాజ్‌ను అవమానించడమేనని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. శివాజీ మహారాజ్ విగ్రహం కూలినందుకు ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పారని, తప్పు చేసిన వ్యక్తి క్షమాపణలు చెప్పాలన్నారు. తప్పు చేసేవాడు క్షమాపణలు చెబుతాడు.. మీరు ఏ తప్పు చేయకుంటే ఎందుకు క్షమాపణలు చెబుతారు? అని ప్రధాని మోడీని రాహుల్ నిలదీశారు. "మోడీ ఎందుకు క్షమాపణలు చెప్పారో అర్థం చేసుకోవాలనుకుంటున్నాను. దాని వెనుక అనేక కారణాలు ఉండవచ్చు. మొదట మోడీ విగ్రహాన్ని నిర్మించే కాంట్రాక్ట్‌ను ఆర్ఎస్ఎస్ క్యాడర్‌కు ఇచ్చారు. బహుశా అతను అలా చేయకూడదని అతను భావించి ఉండవచ్చు. ఆ కాంట్రాక్టర్ మోసం చేసి మహారాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకున్నాడని ప్రధాని భావించి ఉండవచ్చు." అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. శివాజీ మహారాజ్‌కి మాత్రమే కాకుండా మహారాష్ట్ర ప్రజలకు కూడా ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఆగస్ట్ 30న పాల్ఘర్‌లో చేసిన ప్రసంగంలో ప్రధాని మోడీ ఛత్రపతి శివాజీ మహారాజ్‌తో పాటు ఆయన అనుచరులు మరియు ఆయనను దేవతగా గౌరవించే వారందరికీ క్షమాపణలు చెప్పారు. ఇక బుధవారం మహారాష్ట్ర పోలీసులు థానే జిల్లాలోని కళ్యాణ్‌లో విగ్రహం కూలిన ఘటనకు సంబంధించి శిల్పి-కాంట్రాక్టర్ జయదీప్ ఆప్టేను అరెస్టు చేశారు.

# చంద్రబాబు పనితీరు ఆదర్శం..

(మొదటిపేజీ తరువాయి)

నుంచి గట్టెక్కించేందుకు నిర్విరామంగా పని చేశారు. ఈ నేపథ్యం లోనే చంద్రబాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసల్లో ముంచెత్తారు. పని తనం ఆదర్శమంటూ ఆకాశానికెత్తారు. చంద్రబాబు నాయకత్వం, పాలనలో అవిశ్రాంత కృషి నిజంగా స్ఫూర్తిదాయకమని.. ప్రశంసనీయమని కొనియాడారు. అధి్కార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ వారసత్వంగా గత ప్రభుత్వం నుంచి వచ్చిందన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మరోవైపు ప్రకృతి వైపరీత్యం, వీటి నడుమ మీ పాలనా దక్షత, విధి నిర్వహణలో మీరు కష్టపడే విధానం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని చంద్రబాబుని పవన్ కల్యాణ్ కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మీ ప్రోత్సాహకరమైన మాటలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. గత వైసీపీ ప్రభుత్వం పరిపాలనా సంక్షోభం, సంస్థాగత క్షీణత, వనరుల దోపిడీ వారసత్వాన్ని మిగిల్చింది. ఈ సవాలుతో కూడిన పరిస్థితుల మధ్య.. ఇప్పుడు అపూర్వమైన ప్రకృతి వైపరీత్యాల మధ్య, మీ నాయకత్వం, పాలనలో అవిశ్రాంత కృషి నిజంగా స్ఫూర్తిదాయకం, ప్రశంసనీయం. అటువంటి సమయాల్లో మన ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వంతో పాటు నా వ్యక్తిగత బాధ్యతగా నేను భావిస్తున్నాను. సహాయక చర్యల్లో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ వంటి శాఖలు నిర్విరామంగా పనిచేస్తున్నాయి. ఈ సంక్షోభం నుంచి మనం త్వరలోనే బయటపడతామని నేను ఆశిస్తున్నాను' అని పవన్ పేర్కొన్నారు. మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించినందుకు చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ వారసత్వంగా గత ప్రభుత్వం నుంచి వచ్చింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మరోవైపు ప్రకృతి వైపరీత్యం, వీటి నడుమ మీ పాలనా దక్షత, విధి నిర్వహణలో మీరు కష్టపడే విధానం స్ఫూర్తిదాయకం, అభినందనీయం. ఇలాంటి సమయంలో మన ప్రజలను ఆదుకోవడం మన ప్రభుత్వంతో పాటుగా వ్యక్తిగత స్థాయిలో నా కనీస బాధ్యతగా భావిస్తున్నాను. సహాయ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు యుద్ధప్రతిపదికన పాల్గొంటున్నారు.

# న్యాయవ్యవస్థలో నూతన అధ్యాయం

**పట్నా,సెప్టెంబర్ 5 :** భారత న్యాయవ్యవస్థలో ఇటీవల నూతన అధ్యాయం మొదలైంది. ఈ ఏడాది జులై 1 నుంచి భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ అమల్లోకి వచ్చాయి. కాగా.. ఈ కొత్త నేర చట్టాల కింద తాజాగా తొలి శిక్ష పడింది. ఓ హత్య కేసుకు సంబంధించి బిహార్‌లో ఇద్దరికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ఘటన జరిగిన 48 రోజుల్లోనే వారికి దోషులుగా తేల్చి శిక్ష ఖరారు చేయడం గమనార్హం.

# చంద్రబాబుకు తప్పిన ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

వంతెనపై ఆయన నడుస్తుండగానే రైలు ఎదురుగా రావడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. చంద్రబాబుకు అతి సమీపంగా రైలు వెళ్లింది. రైలు తగలకుండా సీఎం ఓ పక్కకు నిలబడి ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. రైలు వెళ్లిపోయాక అధి. కారులు, భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. జస్ట్ మూడు అడుగుల దూరంలో ట్రైన్ ఆగిపోవడంతో ప్రమాదం తప్పినట్లయ్యింది. భారీ వర్షాల కారణంగా పొంగిన వరదలు ఇంకా విజయవాడను వీడలేదు. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ బుడమేరు వరద ప్రవహిస్తోంది. దీంతో ఇప్పటికీ సహాయ కార్యక్రమాలు కొనసాగుతు న్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఈ సహాయక కార్యక్రమాలను పరిశీలిస్తు న్నారు. ఈ క్రమంలో స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగానే సీఎం చంద్ర బాబు ముధరా నగర్ రైల్వే ట్రాక్‌పై నడుచు కుంటూ వెళ్తున్నారు. ఇదే సమయంలో ట్రాక్‌పై నుంచి ట్రైన్ వస్తోంది. ఇది గమనించిన భద్రతా సిబ్బంది.. ట్రైన్ వస్తోందని, అక్కడి నుంచి వెళ్దామని చెప్పారు. మరోవైపు విషయాన్ని గమ నించిన చంద్రదండు కార్యకర్తలు.. లైన్‌మెన్‌ను అలర్ట్ చేశారు. అతను ట్రైన్‌కు ఎర్రజెండా ఊపడంతో ట్రైన్ స్లో అయ్యింది. చంద్రబాబు భద్రతా సిబ్బంది ఆయన చుట్టూ సరౌండ్ అయ్యారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుబాబు కూడా చంద్రబాబు వెన్నంటి ఉన్నారు. ట్రైన్ సరి గ్గా మూడు అడుగుల దూరంలో ఆగిపో యింది. దీంతో భద్రతా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# ఉక్రెయిన్‌తో రష్యా శాంతి చర్చలు..

(మొదటిపేజీ తరువాయి)

రెండు దేశాలు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు సహాయం చేయడంలో భారతదేశం కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఇంతకు ముందు ఉక్రెయిన్, కుర్స్క్ ప్రాంతంలో సైనిక కార్యకలాపాలు కొనసాగించడంతో చర్చలు జరపడానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అంగీకరించలేదు. కానీ తాజాగా పుతిన్ ఉక్రెయిన్‌తో శాంతి చర్చల్లో పాల్గొనడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌పై శాంతి చర్చలకు చైనా, భారత్, బ్రెజిల్ మధ్యవర్తులుగా వ్యవహరించవచ్చని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గురువారం అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ రష్యా, ఉక్రెయిన్ నేతలతో సమావేశాలు జరిపిన తర్వాత, ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వివాదానికి ముగింపు పలకడానికి భారతదేశం సుముఖత వ్యక్తం చేస్తోంది.

## మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దిన

# మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే

### ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని గురుపూజ దినోత్సవంగా జరపాలి దళిత సంఘాల విజ్ఞప్తి

**గుంటూరు : సెప్టెంబర్ 05 (ఆంధ్రపత్రిక) :** అజ్ఞానులుగా అనాగరిక సమాజంలో కొనసాగుతున్న మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించి మహిళలకు జ్ఞానాన్ని అందించిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని భీమ్ సేన్ సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలంబ్రం పేర్కొన్నారు. గురుపూజ దినోత్సవం సందర్భంగా గురువారం గుంటూరు లాడ్జి సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమ్ సేన్ సేవాదళ్ నాయకత్వంలో నల్లపు నీలాంబర మాట్లాడుతూ కొన్నివేల సంవత్సరాల క్రితం మహిళలకి రాత్రిపూట బడులు పెట్టి కిరస నాయి లు లాంతర్ చదువు చెప్పి మహిళల్ని విద్య నేర్పించి మూఢాచారాల్ని అజ్ఞానాన్ని పారదోలిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. అప్పుడు ప్లేగు వ్యాధి వస్తే తన ప్రాణాన్ని లెక్కచేయకుండా వాళ్లకు వైద్యం చేసి ఆమెతోనే మరణించింది మరణించేటప్పుడు వాడి కుమారుడు డాక్టర్ యశ్వంత్ గూడా స్త్రీలకి చదువు చెప్పి విద్యావంతులుగా తయారు చేయాలని పిలుపునిచ్చింది డాక్టర్ యశ్వంత్ కూడా ప్లేగు వ్యాధితో మరణించడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా మహిళలను విద్యావంతులుగా తీర్చి సమాజంలో ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అటువంటి మహనీయురాలు జయంతిని గురుపూజ దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ



సభలో నరసరావుపేట బీఎస్పీ ఎంపీగా పోటీ చేసిన ఓర్సు ప్రేమ రాజు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్లో మాయావతి సీఎం అయిన తర్వాత సావిత్రిబాయి పూలే పేరు మీద ఎన్నో కార్యక్రమాలు ఎస్సి ఎస్టీ బిసి మైనార్టీ అభివృద్ధి కోసం పాటుపడ్డారని తెలియజేశారు. అలాగే ఏపీలో చంద్రబాబు నాయుడు కూడా సావిత్రిబాయి పూలే జయంతి రోజున గురుపూజ దినోత్సవం నిర్వహించాలని పిలుపునిచ్చారు. చారువాక యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చిన్నం డేవిడ్ విలియమ్స్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు క్రితం పూలమ్మే కులంలో పుట్టి ఈ రోజున మహిళలు సమాన హోదాతో రాజకీయంగా అన్ని రకాలుగా రిజర్వేషన్ పొందుతున్నారంటే సావిత్రిబాయి పూలే ఆ రోజుల్లో విద్య నేర్పింది కాబట్టి ఆ చైతన్యంతోనే మహిళలు సగభాగంగా అన్నిట్లో రిజర్వేషన్స్ పొందుతున్నారంటే కేవలం సావిత్రిబాయి పూలే పుణ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాలు కోటేశ్వరరావు నరేంద్ర సుధాకర్ కారం శెట్టి గోపి రైట్ ఇన్ఫర్మేషన్ స్టేట్ మహిళా కన్వీనర్. పరిమి ప్రశాంత్, నక్కల ఫిలిప్ రైల్వే డిపార్ట్మెంట్ రిటైర్యం నాయకుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## కర్లపాటి ట్రస్ట్ సేవలు

# అభినందనీయం

### – ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక) :** వరద బాధితుల సహాయార్థం పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. గురువారం కాకాని నగర్‌లోని ట్రస్ట్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన బాధితులకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేశారు. వరద కారణంగా ఇల్లు కూలిపోయిన పోతులూరి లక్ష్మి, కావటి లక్ష్మి లకు తక్షణ సహాయంగా 10,000 రూపాయలని అందించడం జరిగిందని ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. కర్లపాటి లక్ష్మీ స్రవంతి – సమీర్ కుమార్, లక్ష్మీదీపక్ – పూజ దంపతుల ద్రవ్య సహాయంతో షుమారు 100 కుటుంబాలకు పంపిణీ చేసినట్లుగా ఆయన తెలిపారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు, నాయకులు మైనేని రాధా, బాలకృష్ణ, రాయపూడి వెంకటేశ్వరరావు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలలో ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

### రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనీ రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కోరారు. గురువారం పెనుగంచిప్రోలు మరియు మండలంలోని ముచ్చింతాల, అనిగండ్లపాడు గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన ప్రాంతాలు మరియు నీట మునిగిన పంట పొలాలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో మిర్చి, ప్రత్తి, వరి పంటలు వరదల వలన నీట మునిగి పూర్తిగా నాశనం అయ్యాయన్నారు. పంట నష్టం కింద రైతుకు ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాలకు వెళ్లే రహదారులు మొత్తం వరద నీటి ఉధృతికి పూర్తిగా కొట్టుకొని పోయాయాని తెలిపారు. దాంతో ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని, సంభందిత అధికారులు త్వరితగతిన రహదారులను పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట మండలం, అన్నవరం గ్రామంలో వరద ముంపు ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అన్నవరం పాలేరు బ్రిడ్జికి ఇరువైపుల మరియు అన్నవరం అంతర్గంగా వాగుకు ఇరువైపులా రోడ్డు కొట్టుకుపోయాయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు అదేవిధంగా పొలాలు డ్యామేజ్ అవ్వడం, మోటర్లు పైపులైన్లు కొట్టుకుపోవడం కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫారములు కొట్టుకుపోయి గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా తాతయ్య నష్టపోయిన ప్రతి ఒక్కరు వివరాలను సేకరించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వరదల వల్ల నష్టపోయిన వ్యవసాయ భూములు, రహదారులు, గ్రామాలు వంటి వివరాలు పూర్తిస్థాయిలో సేకరించి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు యానాల గోపీచంద్, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కానూరి కిషోర్, దోగుపర్తి విష్ణు, వడ్డెంపుడి సీతారాములు, కేత శ్రీనివాసరావు గొల్ల సైదులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జోగి రమేశ్ కోసం పోలీసుల గాలింపు

**మైలవరం, సెప్టెంబర్ 5: (ఆంధ్రపత్రిక):** మాజీ మంత్రి జోగి రమేశ్ కోసం ఏపీ పోలీ సులు గాలింపు చర్యలు ముమ్మ రం చేశారు. ఇటీవల ఆయన ముందస్తు బెయిల్ పిటిష న్ను హైకోర్టు డిస్మిస్ చేయడంతో అజ్ఞాతం లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. కాగా చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో జోగి రమేశ్ నిందితుడిగా ఉన్నారు. దీంతో జోగి, ఆయన అనుచరుల కోసం మూడు ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నట్లు తాజాగా సమాచారం అందింది.




### కాపు జాతి అభ్యున్నతికి

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రాయల్ కాప్స్ అధ్యక్షురాలు బొల్ల మల్లేశ్వరి దేవి నాయుడు



**పెడన సెప్టెంబరు 05 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలోని కాపు జాతి అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాయల్ కాప్స్ వ్యవస్థాపక అధ్యక్షులు బొల్ల మల్లేశ్వరి దేవి నాయుడు పిలుపుని చ్చారు. గురువారం గుంటూరులోని రాయల్ కాప్స్ కార్యాలయంలో రాష్ట్ర కమిటీల ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని లికాకర్లమూడి గ్రామానికి చెందిన లింగం నరసింహ స్వామికి రాయల్ కాప్స్ రాష్ట్ర కన్వీనర్గా కమిటీ నిర్ణయం తీసుకుంది. లి ఈ సందర్భంగా దేవి నాయుడు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కాపులకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం నరసింహ స్వామికి దుస్సాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ చైర్మన్ బొల్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వసంత

### అక్కడి ప్రజల కష్టాలు చూసి చలించిన వైనం



**మైలవరం, (విజయవాడ రూరల్), సెప్టెంబరు 5: (ఆంధ్రపత్రిక):** మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలంలోని జక్కంపూడి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలో వరదముంపు బారిన పడిన అపార్ట్ మెంట్ నివాసితుల కష్టాలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం సాయంత్రం స్వయంగా పరిశీలించారు. జేసీబీలో వెళ్లి వారి కష్టాలను స్వయంగా తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో బాధితుల దగ్గరకు వెళ్లి, వారి ఇబ్బందులు అడిగి తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కారించారు. కొవ్వొత్తులు, అగ్గిపెట్టలను పంపిణీ చేయించారు. ఆహారం, తాగునీరు, పాలప్యాకెట్లు పుష్కలంగా అందజేశారని పలువురు బాధితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇప్పటికే రెండు రోజుల పాటు దాదాపు 50 ట్యాంకర్ల నీటిని సరఫరా చేశామన్నారు. ఇది ఊహించని జలప్రళయమని, బాధితులను ఆదుకోవడానికి మా మానవ ప్రయత్నం మేము చేస్తున్నామని పేర్కొన్నారు. వరద తగ్గిపోయి, మేమే వంట వండుకుంటాం అనే కుటుంబాలకి రేపటి నుంచి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కేజీల ఉల్లిపాయలు, 1కేజీ చక్కెర, 2 కేజీల బంగాళదుంపలు ఇస్తామన్నారు. ఎవ్వరూ అధైర్య పడవద్దని బాధిత కుటుంబాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మహాకూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ మానవత్వం చాటుకోవాలని కోరారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## కంచడం గ్రామంలో జాతీయ పోషకాహార మాసోత్సవాలు



**బంటుమిల్లి, సెప్టెంబరు 05 (ఆంధ్రపత్రిక) :** స్థానిక మండల పరిధిలోని కంచడం గ్రామంలో అంగన్వాడి స్కూల్ నందు పోషకాహార మాసోత్సవాల సందర్భంగా వచ్చిన గర్భవతులు బాలింతలకు ప్రజలకు పోషకాహార ఆవశ్యకత, అంగన్వాడి అనుబంధ ఆహారము రక్తహీనత నివారణ వంటి అంశాలపై బంటుమిల్లి పి హెచ్ సి కి సంబంధించిన హెల్త్ ఎడ్యుకేటర్ సిహెచ్ శ్రీనివాస్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మరియు హెల్త్ సూపర్వైజర్ స్థానిక అంగన్వాడీ టీచర్లు మహిళా పోలీస్ హెల్త్ అసిస్టెంట్ అమలేశ్వరి ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో నేడు ఉచిత గ్యాస్ స్టవ్‌ల రిపేరు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 5, (ఆంధ్రపత్రిక) :** వరదలకు పాడైపోయిన వంట గ్యాస్ స్టవ్ లను బాగు చేసేందుకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి కుమ్మరిపాలెం వద్ద ఉన్న షాదీ ఖానాలో ఉచిత గ్యాస్ స్టవ్‌ల మరమ్మత్తు శిబిరం నిర్వహి స్తున్నట్లు విద్యాధరపురంలోని శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీ హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుడమేరు, కృష్ణానది వరదల్లో ఇళ్ళు మునిగిపోయి గ్యాస్ స్టవ్ లు పాడైపోయినవారు ఈ శిబిరానికి వచ్చి తన గ్యాస్ స్టవ్ లను బాగు చేయించుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానుసారం ఉచితంగా గ్యాస్ స్టవ్ లను బాగు చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలుకు ఉత్తమ పురస్కారం



**ఆగిరిపల్లి సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పులి పుష్పలతకు ఎన్రోల్మెంట్ విభాగంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంసా పత్రం, మెడల్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఏలూరు ఎస్పీ శివ కిషోర్, ఏలూరు ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, అబ్రహాంలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ఆగిరిపల్లి నుండి మండల విద్యాధికారి ఆనందకుమార్, సహా ఉపాధ్యాయులైన అల్లాబక్షు, జేవిఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు వర్షం చేస్తున్నారు.

## చెరువు గండి ఆందోళనలో గ్రామస్తులు



**ఆగిరిపల్లి సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి వెనుక ఉన్న ఫీడర్ చెరువుకు గండిపడటంతో నిరంతా వృధాగా కుంపిణీ వాగులోకి వెళుతున్నాయి. చాన్నాళ్ల నుంచి ఎడారిగా ఉన్న వరాహ పుష్కరిణి లోకి ఫీడర్ చెరువులో నుండి నీరు వచ్చి నిండు గా ఉండగా చెరువుకు గండి పడటంతో వరాహ పుష్కరిణి లోని నీరు వెనకకు మళ్ళుతున్నాయి .గ్రామానికి త్రాగునీటి బోర్లకు ప్రధాన వనరులుగా ఈ చెరువుకు గండి పడటంతో నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై గ్రామ ఈవో ప్రసాద్ ను వివరణ కోరగా నీటి ప్రవాహం తగ్గిన తర్వాత గండి పూడుస్తామని, కళింగ వద్ద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగిస్తామని తెలిపారు.

## వరద నష్టం వల్ల ఇల్లు దెబ్బ తిన్న వారిని ప్రభుత్వం తరపునుంచి అన్ని విధాల ఆదుకుంటాం

### బుదవాడ గ్రామంలో వరద నష్టం నన్ను త్రీవంగా కలిచివేసింది నెట్టెం శ్రీ రఘురామ్

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, బుదవాడ గ్రామంలో పర్యటించి వరదలకు నష్టపోయిన ఇళ్లను పరిశీలించి బాధితులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని రఘురాం తెలియజేశారు. పాలేటి నది ఉధృతంగా ప్రవహించడం వల్ల ఊరిలోకి నీళ్లు చేరడం వల్ల 15 ఇల్లు పూర్తిగా 450 ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి .పూర్తిగా దెబ్బతిన్న వాళ్ళ ఇంటింటికి వెళ్లి వాళ్ళందరినీ పరామర్శించి భవిష్యత్తులో పక్కగా ఇల్లు ప్రభుత్వం చంద్రబాబునాయుడు నిర్మించి ఇస్తారని బాధితులకు భరోసా ఇవ్వడం జరిగింది. వరదల్లో చిక్కుకున్న వారికి వరకు అల్ట్రాటెక్ సిమెంట్ వారు ఆహారాన్ని అందించాలని నుంచి ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలనీ తాసిల్దార్‌కి సూచించారు. మహిళలు పెద్ద ఎత్తున వచ్చి తమకు జరిగిన నష్టం గురించి రఘు రామకి చెప్పుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వాళ్ళందరికీ భరోసానిస్తూ గత 40 సంవత్సరాల నుంచి ఇలాంటి విపత్తును నేను చూడలేదని ప్రభుత్వం నుంచి తప్పకుండా మీ అందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుదవాడ గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు



ఆంధ్రపత్రిక

జిల్లాలకు విలేఖరులు కావలెను

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914

గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

## ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా భవనం బద్రి రెడ్డికి ఘన సన్మానం



**వేటపాలెం, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** మహోన్నత వ్యక్తి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజును పురస్కరించుకొని నిర్వహించే ఉపాధ్యాయుల దినోత్సవంలో అక్కయ్యపాలెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవనం బద్రి రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. గురువారం బాపట్ల జిల్లాస్థాయి లో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను కాపు కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, డిఆర్ఓ సత్తిబాబు పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా బద్రి రెడ్డిని పూలమాలవేసి, దుశ్శాలువతో సత్కరించి ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో తనను ఉత్తమ ప్రధానోపాధ్యాయినిగా ఎన్నుకోవడం సంతోషదాయకమని, నిరంతరం పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యాభివృద్ధికి సామాజిక సేవకు ఎప్పుడు ప్రాధాన్యతను ఇస్తా అన్నారు. విద్యతోపాటు ఉన్నతమైన విలువలను విద్యార్థులకు తరచూ బోధిస్తుంటారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సంతమాగులూరులో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**సంతమాగులూరు, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలో వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల ఎంఈఓ కోటేశ్వరావు సర్వేపల్లి రాధాకృష్ణ వారు చేసిన సేవలను వారి యొక్క సంస్కరణ,ఘనతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఏనుబర్ల యలమంద ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ప్రముఖ వ్యాపారవేత కూర్నాల హరి వెంకట సతీష్ చేయూత




**గుంటూరు ,సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** గుంటూరు కు చెందిన ప్రముఖ వ్యాపారవేత కూర్నాల హరి వెంకట సతీష్ ఆధ్వర్యంలో విజయవాడ లోని వరద బాధితులకు ఐదు లక్షల విలువచేసే నిత్యవసరుకులు మరియు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలోని బస్టాండ్ సమీపంలో గల సిటీ మార్కెట్ వద్ద నుండి విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన కార్లులాను బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వనమా నరేంద్ర, మరియు కూర్నాల సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న సహాయంతో పాటు తమ వంతు సహాయార్థం బాధితులకు అండగా నిలవడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు. వరద తుఫాను వలన సర్వస్వం కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విజయవాడ వాసులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్ సతీమణి కూర్నాల ఉమాదేవి, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల కాలం అప్రమత్తంగా ఉండాలి

### ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ శరత్



**అద్దంకి,సెప్టెంబర్ 5(ఆంధ్రపత్రిక) :** వర్షకాలం కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లా శరత్ తెలిపారు చల్లార్చిన త్రాగునీరు వాడాలని పాడైపోయిన ఆహార పదార్థాలను వాడరాదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ పట్టణంలో పారిశుద్ధ్యాన్ని పగడ్బందీగా నిర్వహి ంచాలని డాక్టర్ తెలిపారు తుఫాన్ వరదలు ప్రకృతి వైపరీత్యాలు వలన డయేరియా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ శరత్ తెలిపారు కాచి చల్లార్చిన నీరు లేదా క్లోరిన్ కలిపిన నీటిని మాత్రమే త్రాగడానికి ఉపయోగించాలి భోజనానికి ముందు మలవిసర్జన తరవాత సబ్బును ఉపయోగించి చేతులను శుభ్రం చేసుకోవాలి ఈగల వాలిన ఆహార పదార్థాలు పాడైన చెడిపోయిన కూరగాయలు పండ్లు మాంసం మొదలైనవి తినరాదని అని అన్నారు బహిరంగ ప్రదేశాలలో చెడిపోయిన ఆహార పదార్థాలను పారేయరాదని తెలిపారు అప్పుడే వండిన ఆహార పదార్థాలు మంచినీటిపై మూతలు తప్పనిసరిగా ఉపయోగించాలి ఇంటిని పరిశుభ్రంగా ఉంచాలి అన్నారు ముఖ్యంగా ప్రాణాంతకమైన డెంగ్యూ జ్వరం లక్షణాలు తలనొప్పి జ్వరం కీళ్ల నొప్పులు ఒళ్ళు నొప్పులు దద్దుర్లు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆస్పత్రికి తీసుకెళ్లాలి అన్నారు ఈ డెంగ్యూ జ్వరం దోమ కాటు వలన వస్తుంది కాబట్టి ప్రజలు దోమతెరలను వేపాకు పొగను కాలవలలో మురుగు లేకుండా ఆయిల్ బాల్స్ ఉపయోగించాలని తెలిపారు అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని విష జ్వరాలకు వైద్యం అందుబాటులో ఉందని అన్నారు డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది ల్యాబ్ పరికరాలు విష జ్వరాలకు రక్తపరీక్షలు చేయడం జరుగుతుందని కావున ప్రజలు జ్వరం ఉన్నట్లయితే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని తెలిపారు ఎవరైనా అనారోగ్యానికి గురై నట్లయితే సమీపంలోని వైద్య ఆరోగ్య సిబ్బందిని ప్రాథమిక ఆసుపత్రి పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య సహాయం పొందాలి అన్నారు .

## తల్లిదండ్రులు జన్మనిస్తే... జీవితాన్నిచ్చేది గురువులు







**చిలకలూరిపేట శ్రీ శారద జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం -ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి, చదలవాడ అరవిందబాబు-పాఠశాల ఆవరణలో కళావేదికను ప్రారంభించిన ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి, చదలవాడ**

**చిలకలూరిపేట సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** తల్లిదండ్రులు జన్మనిస్తే జీవితాన్నిచ్చేది గురువులని... అందుకే వారిని దైవంగా భావించే సంస్కృతి మనదన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. వేసే ప్రతి అడుగులు శిష్యుల ఉన్నతిని కోరుకునే ఈ వృత్తిని మించిన సంతృప్తి కూడా మరెక్కడ లభించదని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. గురువారం చిలకలూరి పేట పట్టణంలోని శ్రీ శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థి తడికమళ్ల మోహనరావు సొంత నిధులతో నిర్మించిన హరనాథబాబు కళావేదికను ప్రత్తిపాటి, చదలవాడ ప్రారంభించారు. అంతకు ముందు వారిద్దరికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ఎన్‌సీసీ క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించారు. పాఠశాలలో పరిస్థితులు, విద్యా వసతులను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధా కృష్ణన్ అని... ఆ సేవలకు గుర్తుగానే సర్వేపల్లి ఆయన జయంతిని దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి దేశ ప్రథమ పౌరుడిగా రావడం కూడా అంతా గర్వించదగిన విషయమన్నారు. ఈరోజు జాతి భవిష్యత్‌ను నిర్దేశించేది యువత అని, అలాంటి యువశక్తిని తరగతి గదుల్లో సానబట్టి.. దేశం తలరాతను నిర్ణయించే శక్తి తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. ఈ యజ్ఞం లో చిన్న వయసులో పదో తరగతి లోపు ఉపాధ్యాయులు నేర్పించే విద్యా బోధనలు ఎంతో అమూల్యమైనవని తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. విద్యార్థుల్లో క్రమశిక్షణ, అక్షరజ్ఞానం పెంపొందిస్తూ వారి నడవడికలో కీలకపాత్ర పోషించేది ఉపాధ్యాయులేనని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చినటువంటి వారిలో అనేకమంది ఉన్నత పదవుల్లో ఉన్నారని, ఈ దేశ అత్యున్నత స్థానానికి ఎదిగినటువంటి ఉపాధ్యాయులు చాలామంది ఉన్నారని, వేలు, లక్షల్లో ఉన్నారన్నారు. చిలకలూరిపేట పట్టణ సీఐ రమేష్ కూడా ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చారన్నారు. సమ సమాజ స్థాపనలో గురువుల పాత్ర ఎంతో గొప్పది, చాలా విలువైందని, వారి గురించి ఎంత చెప్పినా తక్కువేనని పేర్కొన్నారు. తల్లిదండ్రుల తర్వాత చిన్నారులకు అతి ముఖ్యమైనటువంటి వ్యక్తి ఎవరంటే గురువేనని వివరించారు. ఆ గురువు ఇచ్చే విద్యా బోధనలే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని, శక్తిని కూడా ఇస్తుందన్నారు. గురువులను ప్రతిఒక్కరూ ఆరాధించాలని, పూజించాలని సూచించారు. తాము చదువుకునే రోజుల్లో ఇంకా చాలా సిస్టమ్స్ ఉండేవని, ప్రైవేట్ విద్యా సంస్థలు వచ్చిన తర్వాత అవన్నీ చాలావరకు కనుమరుగయ్యాయని అన్నారు. ఉపాధ్యాయుల గొప్పదనాన్ని ఎప్పటికీ మరచిపోలేమని తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## విజయవాడ వరదబాధితులకు ఇప్పుడు కావాల్సింది చేతలు

### వరద బాధితులకు ఆహారం, నీళ్లు, వైద్య సేవలు అందేలా ప్రత్యేక దృష్టి

### వరద పరిస్థితులు, సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించిన ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి, చదలవాడ








**చిలకలూరిపేట, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** విజయవాడ వరద బాధితులకు ఇప్పుడు కావాల్సింది చేతలు తప్ప మాటలు కాదన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఏ మాత్రం మానవత్వం మిగిలి ఉందనిపించుకోవాలన్నా... వరద ముంపు నుంచి ఇప్పుడిప్పుడే తెరిపిన పడుతున్న బాధితులకు భరోసా కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు ఎవరికి తోచిన రీతిలో వారు చేతనయినంత సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. స్థానిక 45వ డివిజన్ పరిధిలో మూడో రోజు వరద పరిస్థితులు, పునరావాస కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులకు త్వరితగతిన సాయం అందేలా దిశానిర్దేశం చేశారు. సితార జంక్షన్, జోజినగర్, తదితర ప్రాంతాల్లో బాధితులందరికీ ఆహారం, తాగునీరు అందేలా సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తూ అప్పటికప్పుడు అధికారులు, సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు. లోటుపాట్లు కనిపిస్తే అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిచారు. ముంపు ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో వాటిని అడ్డుకునేందుకు ప్రత్యేకంగా తయారుచేసిన అత్యవసర వైద్య కిట్లను బాధితులకు అందించారు. వరద ఉధృతి శాంతించడంతో బాధితులకు సహాయక చర్యలు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ బాధితులు ఎవరూ అధైర్యపడవద్దని ప్రతి ఇంటికి ఆహారం, మంచినీరు, మందులు అందిస్తామన్నారు. కాలనీల్లో బురద తొలగింపు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇతర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున అగ్నిమాపక శకటాలు, పారిశుద్ధ్య కార్మికులు వచ్చి పారిశుద్ధ్య పనుల్లో పాల్గొంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

## పది లక్షలు విరాళం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** విజయవాడ వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వన రుల శాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి తన వంతు సాయంగా వరద బాధితులకు 10 లక్షల విరాళం అందజేశారు.

## డైనమిక్ లీడర్ తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు వరద బాధితులకు భోజన ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ ప్రత్యేక వాహనంలో తరలింపు



**ఎ. కొండూరు, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** డైనమిక్ లీడర్ తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వరద బాధితుల సహాయార్థం ఎ. కొండూరు మండలం కంభంపాడు గ్రామ వాస్తవ్యులు కృష్ణారావు పాలెం గురుకుల పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బాలమర్తి నాగమణి వైఫ్ ఆఫ్ వెంకటరత్నం తన సొంత ఖర్చులతో తన కష్టార్జితం సొమ్ములను ఖర్చుపెట్టి 500 మందికివిజయవాడ వరద బాధితుల కొరకు భోజనం తయారు చేసి ప్రత్యేక వాహనంలో గురు వారం విజయవాడకు తరలించినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరాశ్రులైన వరద బాధితులకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకొచ్చి ఆహారం తాగునీరు పాల ప్యాకెట్లు సరఫరా చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. ప్రకృతి వైపరీత్యం ఎదురైనప్పుడు సహాయం అందిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంటుందన్నారు. వరదలో చిక్కుకున్న చివరి వ్యక్తి వరకు ఆహారాన్ని అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు ఎన్డీయే కూటమి సభ్యులు అధికా రులు ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే ఇవన్నీ సక్రమంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంభంపాడు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు భీమాల నాగేశ్వరావు దుద్దేల స్వామి మలమంటి ఏలియా బాబు బి గోపిరాజు ఎం హరిబాబు చిట్టిబోతుల మురళీకృష్ణ ఎస్సై చల్లా కృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి సుజనాచౌదరి ఆర్థికసాయం



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 5, (ఆంధ్రపత్రిక):** అనారోగ్యంతో మరణించిన మానేపల్లి సుబ్బారావు కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కె ఎల్ రావు నగర్ లో గురువారం సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించారు. నిరుపేద అయినటువంటి సుబ్బారావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని 46వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుర్రం కొండ సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే తమ కార్యాలయ సిబ్బందికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 10,000 వేలను అందజేయాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది నగదును అందజేశారు. కార్యకర్తలకు ఎన్డీయే కూటమి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే సుజనా కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరద బాధితులకు మెదరమెట్లకు చెందిన సింతైట్ కంపెనీ తరుపున 10 లక్షలరూపాయులు విరాళం



**కొరిశపాడు, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక ):** విజయవాడ నగర సరిహద్దులలో విలయ తాండవం చేసిన భారీ వర్షాలు వలన చాలా మంది నిరాశ్రయులు అయినా పాఠకులకు విధితమే. రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది వరద బాధితులకు ఆర్థిక సహాయ కార్యక్రమం లో భాగంగా బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం మేదరమెట్ల లో గల సింథైట్ యాజమాన్యం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని కలిపి 10 లక్షలు చెక్కును ఫ్యాక్టరీ మేనేజర్ అబ్దుల్ సలామ్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు. వరద బాధితులకు ఆర్థిక సహాయం చేసిన సింథైట్ యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు.

## వరద బాధితులకు రెకోమాక్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆహార పొట్లాలు




**కొరిశపాడు సెప్టెంబర్ 5(ఆంధ్రపత్రిక ) :** వరద బాధితుల సహయార్థం బాపట్ల జిల్లా అద్దంకి మండలం వెంకటాపురం గ్రామ నివాసి రెకొమాక్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్,అధినేత, దాట్ల. రాజా వారి తరపు నుండి 1500 మందికి ఆహారము, మంచి నీరు ను పంపించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు గ్రామ నాయకులు దాట్ల.రత్నాకర్, దాట్ల. సురేష్, దేవరపల్లి. చంద్రారెడ్డి, మున్నగంటి, నరసింహచారి, గొల్ల పాటి. వెంకటాచారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాట్ల. రాజా మాట్లాడుతూ ఈ రోజు నుండి విజయవాడ వరద బాధితుల కోసం తన వంతు సహయ సహకారాలు అందిస్తానని అయన తెలియ పరిచారు.ఈ సందర్భంగా రాజా ను గ్రామస్తులు అభినందించారు.

## గ్రంథాలయంలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి




**సంతమాగులూరు, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** మండల గ్రంథాలయ శాఖ నందు గురువారం గ్రంథ పాలకులు విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వ ర్యం లో భారత తొలి ఉపరాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు అనాధల అమ్మ ,మానవతావాది, నోబెల్ గ్రహీత ,భారతరత్న స్వర్గీయ కుమారి మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవం మరియు మదర్ తెరిసా వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి : ఎస్సై చౌదరి



**బల్లికురవ సెప్టెంబర్ 5 (ఆంధ్ర పత్రిక):** మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని బల్లికురవ ఎస్సై చౌదరి గురువారం తెలిపారు. ఎస్ఐ చౌదరి మాట్లా డుతూ.. పోలీ సుల అనుమతులు తీసుకున్నాకే మండపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగిల్ విండో విధానంలో అనుమ తులు పొందాలన్నారు. అనుమతులు లేని పక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు.

# గత పాలకుల వైఫల్యం

**ం ప్రకృతి వైపరీత్యాల రూపేనా పంట నష్టం**
**ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలతో వరద ముప్పు**
**ం కొల్లిపర మండల ముంపు ప్రాంతాల్లో పర్యటనలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**



**గుంటూరు : సెప్టెంబర్ 05 (ఆంధ్రపత్రిక) :** ఎన్నడూ లేని విధంగా వరదలు పోటెత్తాయి. గడిచిన ఐదేళ్లలో బ్యారేజీలు, డ్యాం ల నిర్వహణ పట్టించుకుని ఉంటే సమస్య సగం తగ్గి ఉండేది. ఇష్టారాజ్యంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల మూలంగానే అపార వరద నష్టం సంభవించింది.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న వరద ప్రభావిత ప్రాంతాలైన కొల్లిపర మండలంలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి పెమ్మసాని గురువారం పర్యటించారు. అత్తలూరిపాలెం వల్లభాపురం మున్నంగి పిడపర్తి పాలెం కొల్లిపర బొమ్మువానిపాలెం గ్రామాలలో పర్యటిస్తూ ముంపునకు గురైన అరటి, పసుపు, నిమ్మ తదితర పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వల్ల తలెత్తిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పంటలపై రైతులు పెట్టిన పెట్టుబడి, పంట బీమా, ప్రత్యామ్నాయ పంటలు తదితర అంశాలపై రైతులతో చర్చించారు. అలాగే సంబంధిత ప్రభుత్వ శాఖలైన వ్యవసాయ, డ్రైనేజ్, ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడుతూ పంట నష్టం పై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రాప్ బుకింగ్, భీమా తదితర చర్యల ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే కాంపోనెంట్, సబ్సిడీ, బీమా తదితర ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందేలా చూడాలన్నారు.

**వైసిపి వైఫల్యం**

'వైసిపి ప్రభుత్వం లో ఐదేళ్లు నిద్రపోయిన నాయకుల వైఫల్యం కారణంగానే ప్రస్తుతం ఈ స్థాయిలో నష్టం సంభవించింది. బలహీనపడ్డ కరకట్టల నిర్వహణ గాలికి వదిలేసి, బ్యారేజ్, డ్యామ్ ల నిర్వహణను పట్టించుకోకుండా ఐదేళ్లు కళ్ళు మూసుకున్నారు. అప్పటి ఆ తప్పులు మళ్ళీ జరగకుండా టిడిపి ప్రభుత్వం తక్షణ చర్యలకు ఉపక్రమించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పంట బీమా తో పాటు ఎరువులు, విత్తనాల సబ్సిడీ ఇతర అంశాల పైన దృష్టి సారించింది. ప్రస్తుత వరద నష్టం, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయ చర్యలు చేపడతాం అని పెమ్మసాని వివరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగ సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్ మేదరమెట్ల శ్రీనివాసరావు తదితర గ్రామ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

**మాజీ మంత్రి ఆలపాటి రాజా**

లంక గ్రామాల్లో పంట నష్టం తీవ్రంగా జరిగింది. వరి పంటకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అన్నవరపు లంక, కొత్తూరు లంకలో పంటలు పూర్తిగా నీట మునిగాయి. పరిస్థితిపై కేంద్ర సహాయ మంత్రి నేడు, రేపు కొల్లిపర, తెనాలి మండలాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించబోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో హుద్ హుద్ తుఫాను తర్వాత యుద్ధ ప్రాతిపదికను తీసుకున్న చర్యల విధంగానే నేటి వరద నష్టం తర్వాత కూడా సహాయక చర్యలను అమలు చేస్తున్నారు. ఆ కారణంగానే రెండు రోజుల్లో విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి పూర్తిగా భోజనం ఇతర సదుపాయాలు కల్పించగలిగారు.

# కోరుకొండలో ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక

**డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీరాములు నాయుడు హాజరు**



కోరుకొండ, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) : కోరుకొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ప్రజా వేదిక సభ జరిగింది. సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన 22 గ్రామాలలో నిర్వహించిన16 విడత ఆడిట్ నివేదికల ఆధారంగా 2023 ఏప్రిల్ 1 నుండి నుండి 2024 మార్చి 31 వరకు సుమారు10 కోట్ల 54 లక్షల రూపాయలు విలువైన పనులకు సంబంధించి ప్రజావేదికలో చర్చించి, సమీక్షించారు. కూలీలకు వేతనంగా సుమారు తొమ్మిది కోట్ల 17 లక్షల రూపాయలు, మెటీరియల్ కింద కోటీ 36 లక్షలు ఉపాధి హామీ ద్వారా చెల్లించడం జరిగిందన్నారు. ఈసభకు తూర్పుగోదావరి జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్ శ్రీరాములు నాయుడు, హాజరయ్యారు. ఉదయం నుండి రాత్రి సమయం అయ్యే వరకు గ్రామాలు వారిగా సోషల్ ఆడిట్ బృందం నివేదికలపై ప్రాజెక్ట్ డైరెక్టర్, ఏపీ డి లు సమీక్షించి, అక్కడికక్కడే కొన్ని చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి కొన్ని పనులు పనులు ప్రారంభం కాకుండానే ఉన్నాయని అటువంటి వాటిని రద్దు చేయమని ఆదేశించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ ద్వారా నాటిన మొక్కలు సామాజిక తనిఖీ బృందం ఫీల్డ్ కి వెళ్ళినప్పుడు కనిపించకపోవడంతో వాటి స్థానంలో మళ్లీ మొక్కలు నాటాలని ఆదేశించినట్లు వెల్లడించారు. మస్టర్లు వేయకుండా కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్లు డబ్బులు చెల్లించారని అటువంటి చోట్ల ఫీల్డ్ అసిస్టెంట్ ల నుండి రికవరీ చేయాలని ఆదేశించినట్లు తెలియజేశారు. అయితే వాస్తవానికి కూలీలకు సొమ్ము చెల్లించారని, మస్తరు లేకపోవడం వల్ల భవిష్యత్తులో ఇటువంటి పునరావతం కాకుండా ఉండటం కోసం చర్యలు తీసుకున్నామన్నారు. మునగాలకు సంబంధించి గ్రామస్తుల ఆరోపణలపై ఎంపీడీవోను విచారించాల్సిందిగా సూచించినట్లు తెలిపారు. మండలంలో నిర్వహించిన సామాజిక తనిఖీలు పెద్దగా లోపాలు ఏమి రాలేదని, వచ్చినటువంటి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈసభకు హాజరైన కోటి మాజీ సర్పంచ్ అడపా వీరబాబు మాట్లాడుతూ, కోటి గ్రామంలో కేవలం 146 మంది డిసేబుల్ పెన్షన్ ఉండగా, వారిలో 20 మందిని మాత్రమే సామాజిక తనిఖీ గుర్తించిందని, డోర్ లాక్ పేరుతో చాలామందిని తనిఖీ చేయలేదని తెలియజేశారు. అయితే 146 మందిని తనిఖీ చేయాలని, అర్హత ఉన్న ఏఒక్కరికి పెన్షన్ పోకుండా చూడాలని, డ్వామా ఏపిడి బి రాంప్రసాద్, ఎంపీడీవో పీఎస్ నరేష్ కుమార్ లను కోరారు. ఈవిషయమై 146 మందిని విచారించాలని ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అంబుడ్స్ పర్సన్ ఎస్ ఖాదర్ భాషా, డ్వామా హెచ్ ఆర్ డి నరేష్, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి తులసి నాయక్, డి ఆర్ డి ఏ డిపిఎం మాలతి, ఏపీవో యు భ్రమరాంబ, మండల ఇంజనీరింగ్ అధికారి సత్య ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీష్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ కార్యాలయ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## కె.జగన్నాథపురం హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అయినవిల్లి సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) :** అయినవిల్లి మండలం కె.జగన్నాథపురం జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వివేకానంద సేవా సమితి నాయకులు గనిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఉపాధ్యాయులకు, ఎంపీ స్కూల్ ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్ లకు నాన్ టీచర్స్ స్టాఫ్ కి శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వీట్ బాక్స్ అందజేసారు. ఈ సందర్భంగా గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ మాట్లాడుతూ విద్యార్థులలో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం పంచుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. విద్యార్థులు అందరూ ఉపాధ్యాయులను దైవంగా భావించాలని వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని విద్యార్థులను సరైన మార్గంలో తీర్చిదిద్ది ఉన్నత స్థితిలో ఉండేలా చేసేవారే ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లాది మల్లి బాబు మాస్టారు, వార్డ్ మెంబర్ శ్రీకాకోలపు రాధాకృష్ణ, యనమదల వెంకటరమణ, తాడినాటి వెంకటేశ్వరరావు, నల్లా మణికంఠ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.సూర్యకుమారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో మమతానుబంధం ఉండాలి

**విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**



**గుంటూరు : సెప్టెంబర్ 05 (ఆంధ్రపత్రిక) :** విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, విజ్ఞాన్స్ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అందుకోసమై యూనివర్సిటీలోని అధ్యాపకులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం 6 నెలల పాటు ఇండస్ట్రీలకు పంపే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేసారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఏ రంగంలోనూ లేని, ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్న అతి గొప్ప అవకాశం సాధ్యమైనంత మంది శిష్యులను పొందడమేనని వెల్లడించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సమాజంలోనే అత్యున్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు ఆయన ఎదిగిన తీరు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారందరికీ ఆదర్శనీయమన్నారు. కొంత మంది విద్యార్థులు చదువులో వెనుకబడినా సరే ఎందరో ప్రపంచ విజేతలుగా నిలిచారని, మేధావులుగా విలసిల్లారని, ఎవరూ చిన్నారులపై చదువు విషయంలో ఒత్తిడి చేయరాదని సూచించారు. విజ్ఞాన్ యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుడి చేతుల్లో ఉందని, భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అతడిదేనని చెప్పారు. రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు క్రీడా కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన అధ్యాపక సిబ్బందికి బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, ప్రిన్సిపల్ జే.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుడమేరు కాల్వకి, నదికి తేడా తెలియని జగన్ రెడ్డి మాటలు హాస్యాస్పదం

**తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్**



**గుంటూరు : సెప్టెంబర్ 05 (ఆంధ్రపత్రిక) :** గత రెండు రోజుల క్రితం విజయవాడ ముంపు ప్రాంతాల్లో పర్యటించిన జగన్మోహన్ రెడ్డి మాటలు హాస్యస్పదంగా ఉన్నాయని బుడమేరు కాలువకి, నదికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ హొటల్స్ అసోసియేషన్ మరియు గుంటూరు జిల్లా కిరాణా షాప్స్ అసోసియేషన్, మరియు పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి విజయవాడ వరద బాధితుల సహాయార్థం 7వేల బ్రెడ్ ప్యాకెట్లు, పదివేల వాటర్ బాటిల్లు,6 వేల మందికి భోజనం, ఉన్న వాహనాలకు ఎమ్మెల్యే నసీర్ పచ్చ జెండా ఊపి విజయవాడ ము%శీ%పు ప్రాంతాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పులివెందుల శాసన సభ్యులు జగన్ రెడ్డి భారీ వర్షాల కారణంగా విజయవాడ ప్రాంతమంతా జలమయమై ప్రజలు అల్లాడిపోతుంటే ప్రకృతి విపత్తును మ్యాన్ మేడ్ అంటూ ప్రభుత్వం పై వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదకరంగా ఉందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఇటువంటి కష్ట పరిస్థితులలో ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రతిపక్షం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, గతంలో తమ వైసిపి ప్రభుత్వ వైఫల్యానికి ప్రజలు బుద్ధి చెప్పినా వైసిపి నేతల్లో ఇంకా మార్పు రాలేదని, వైసీపీ నేతలకు ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే నసీర్ వ్యాఖ్యానించారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి, పగలు కష్టపడుతూ ఇంటిని సైతం వదిలి విజయవాడ కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి వరద ప్రాంతాలను పర్యటిస్తూ పరిస్థితులు అదుపులోకి వచ్చేంతవరకు అధికారులను, మంత్రులను ఎమ్మెల్యేలను సైతం వార్డులు కేటాయించి ము%శీ%పు ప్రాంతాల్లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చే విధంగా అప్రమత్తం చేస్తూ కష్టపడుతున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద విమర్శలు చేయడం వైసిపి నేతలకు సరికాదని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి పలు అసోసియేషన్లు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి విజయవాడ వరద బాధితులకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరు వరద బాధితులకు తమ వంతు సాయం అందించాలని ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చాడు. ఆంధ్రప్రదేశ్ హొటల్స్ అసోసియేషన్ సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, రాజశేఖరరెడ్డి, నజీర్, ప్రతాప్ శ్రీకాంత్, బాబు, కిరాణా అస్ససియేషన్ గణేష్, అరవపల్లి శ్రీనివాస్ రావు, మామది సురేష్, నిరమానూరి సురేష్, కొనకళ్ళ సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత

**విశాఖపట్నం, సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక) :** ఈ నెల 6న శుక్ర వారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు , వేపగుంట సెక్షన్ పరిధిలో 33/11కేవీ సబ్‌స్టేషన్ విరాట్ నగర్ లో , 11 కేవీ నాయుడు తోట ఫీడర్ పై చెట్ల కొమ్మలు తొలగించుటకు, నిర్వహణ కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీ ఈపీడీసీఎల్ జోన్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. కావున కింది ప్రాంతాలైన విరాట్ నగర్, దుర్గానగర్, గౌతమ్ నగర్, సాయిమాధవ్ నగర్ కృష్ణా నగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. సంబంధిత అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## శరవేగంగా సాగుతున్న జీవీఎంసీ సహాయక చర్యలు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) :** మహా విశాఖ నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు ,పారిశుద్ధ్య కార్మికులు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను శరవేగంగా సాగిస్తున్నారని , జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ గురువారం తెలిపారు. విజయవాడ 64వ వార్డులో వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు , మంచినీరు పంపిణీ కార్యక్రమం నిర్వహణను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి స్వయంగా పరిశీలించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులు మేరకు విజయవాడ 64 వార్డులో గల కుందావారి కండ్రిక, ఎన్. ఎస్.సి బోస్ నగర్, బి.వి. సుబ్బారెడ్డి స్కూల్ ఏరియా, ప్రజాశక్తి నగర్, విద్యాసాగర్ ఎన్జీవోస్ కాలనీ, ఎం ఐ జి యూ డి ఏ కాలనీ లలో పారిశుధ్య పనులను, వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార ప్యాకెట్లు, మంచినీటి బాటిల్స్ ను జీవీఎంసీ ఉద్యోగులతో పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ అధికారులు,ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు విజయవాడలో గల 20వ వార్డు నుండి 64వ వార్డు వరకు పలుచోట్ల పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ప్రజలకు అందించే సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని, తనతో పాటు చైల్డ్ వెల్ఫేర్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కూడా వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు, మంచినీరు పంపిణీ , పారి శుధ్య నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్నారని కమిషనర్ తెలిపారు.

## మాతృ మరణాలపై జిల్లా వైద్యాధికారి ఆగ్రహం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) :** మాతృ మరణాలు సంభవిస్తే ఉపేక్షించేది లేదని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అద్యక్షతన మాతృ మరణాల పై సమీక్ష నిర్వహించారు . ఆగష్టు నెలలో 2 మాతృ మరణాలు సంబవించాయని, రైల్వే న్యూ కోలనీ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలో 1, స్వతంత్ర నగర్-01 పట్టణ ఆరోగ్య కేంద్ర పరిదిలో 1 మొత్తం 2 మాతృ మరణంలు సంబవించాయని, ప్రభుత్వాసుపత్రిలో మాతృ మరణాలు లేకుండా చూడాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎవరైనా గర్భిణీలు అస్వస్తత కు గురైనప్పుడు సంబందిత వైద్య ఆరోగ్య కార్యకర్తలు ఆ గర్భిణీ స్త్రీని వెంటనే డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్లి తగిన వైద్యం చేయించాలి. ఇకముందు మాతృ మరణాలు జరగకూడదని ఆదేశించారు.

## గైస్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి విగ్రహావిష్కరణ



**విశాఖపట్నం, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక) :** సనికప్ర భుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కళాశాలలో ఐదవ బ్యాచ్ విద్యార్థిగా విద్యనభ్యసించి అదే కళాశాలకు ప్రిన్సిపాల్ బాధ్యతలను నిర్వర్తించి అంచెలంచెలుగా ఎదిగిన డాక్టర్ బి.దేముడు తల్లిదండ్రులు అయినా సన్నీ బాబు ఎర్రయమ్మ గార్ల జ్ఞాపకార్థం విగ్రహాన్ని కళాశాల మెయిన్ బిల్డింగ్ దగ్గర ప్రతిష్టింప చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా కె.వి. రమణ , విభాగాధిపతులు డాక్టర్ బి వి లక్ష్మణ్ రావు ,సిహెచ్. జయ ప్రకాష్ రెడ్డి, డి. దామోదర్, పెట్రోలియం యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ డా. వి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ఐ ఎస్ టి డి నేషనల్ మెంబర్ ఓ. ఆర్ . మ్ రావు , లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రొఫెసర్ ప్రసాద్, , గోపాల క్రిష్ణ,కళాశాల ఫస్ట్ బ్యాచ్ మెరిట్ స్టూడెంట్ అయిన కనక సాయి ,అధ్యాపకులు, ఆఫీస్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొనీ విజయవంతం చేశారు.

## భూపతిపాలెం గురుకుల పాఠశాలకు రూ. 2.50 లక్షలతో ఇన్వెర్టర్లు

**ఇన్వెర్టర్లు సమకూర్చిన సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం**
**ప్రారంభించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**
**సత్తిబాబును సన్మానించిన ఎమ్మెల్యే జ్యోతుల**



**గోకవరం, సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక) :** భూపతి పాలెం గురుకుల పాఠశాలలో గోకవరం సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు ఏర్పాటుచేసిన ఇన్వెర్టర్లను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గురువారం ప్రారంభించారు. పాఠశాలను ఎస్ ఎంసి చైర్మన్ గల్లా రాము,



స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించా రు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ఇటీవల తాను పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించానన్నారు. అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న పాఠశాల కావడంతో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే సమస్యను పాఠశాల చైర్మన్ గళ్ళ రాము ద్వారా తెలుసుకున్న సొసైటీ మాజీ చైర్మన్ గాజింగం సత్తిబాబు సమస్య పరిష్కారాన్ని ముందుకు వచ్చారన్నారు. ఆయనతో పాటు ఆయన క్లాస్మేట్స్ తరపున రూ. 2.50 లక్షల విలువైన ఇన్వెర్టర్లను గాజింగం సత్తిబాబు అందించారన్నారు. దీంతో విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. అనంతరం దాత గాజింగం సత్తిబాబును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పాఠశాలలో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఎంసి చైర్మన్ గల్లా రాముకు ఎమ్మెల్యే సూచించారు. ఇన్వెర్టర్ల ఏర్పాటులో సహకరించిన చింతల రవికాంత్, దాసరి సతీష్, మాజీ జడ్పిటిసి బోసుబాబు, కాకి ప్రసాదు, పడాల శివ, ఇనకోటి పెద్దలు, రెయిన్బో డాక్టర్లకు సత్తిబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ్యోతి, పాఠశాల కమిటీ చైర్మన్ గల్లా రాము, ప్రిన్సిపల్ బి రవి, కామరాజుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు, టిడిపి సీనియర్ నాయకులు భరత్ బాబు, సత్యం రాజా, ఇడుదల అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.










మధురానగర్, దేవినగర్,
వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన





# ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్



**అమరావతి, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):** వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో అప్పిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైసీపీ అధికారం లో ఉన్న సమయంలో 19 అక్టోబర్ 2021న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డాయి. పార్టీ ఆఫీసులోకి దూసుకొచ్చి.. కార్యాలయాన్ని మొత్తం ధ్వంసం చేశారు. ఆఫీసులో ఉన్న టీడీపీ నేతలు, కార్యకర్తలపైనా దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆఫీసులోని ఫర్నీచర్ మొత్తం ధ్వంసమైంది. ఈ ఘటనలో వైసీపీ నేత దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి. నందిగాం సురేష్, తలశిల రఘురామ్‌తో పాటు 14 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగానే తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగాం సురేష్‌ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేయగా.. ఇప్పుడు అప్పిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఇక సీఎం చంద్రబాబు నివాసంపై దాడి కేసులో నిందితుడుగా ఉన్న ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో లేకపోవడంతో.. హైదరాబాద్‌లోని ఆయన నివాసాల్లో తనిఖీ చేశారు. అక్కడా లేదని తెలిసింది.

# పవన్ కళ్యాణ్‌కు స్వల్ప అస్వస్థత



**అమరావతి, సెప్టెంబర్ 5 (ఆంధ్రపత్రిక):**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. వైరల్ జ్వరం, దగ్గుతో బాధ పడుతున్నారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు.

స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్‌కి వరద ముప్పుపై ఆరా తీశారు.

# ఎంపీలంతా ఏకంకావాలి

## - ఎంపీ వి.బాలశౌరి



**అమరావతి,సెప్టెంబరు 5 (ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో వరద నష్టంపై ప్రధాని మోదీకి లేఖ రాసినట్టు మచిలీపట్నం ఎంపీ వి.బాలశౌరి తెలిపారు. భారీ వర్షాలు, వరదల కారణంగా కృష్ణా, గుంటూరు జిల్లా ప్రజలు సర్వస్వం కోల్పోయారన్నారు. 2008లో బిహార్లో వరదలు వచ్చినప్పుడు ఎంపీలంతా స్పందించారని, రూ.10లక్షల చొప్పున నిధులు, నెల జీతం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఏపీకి కూడా ఎంపీలంతా రూ.50లక్షల చొప్పున ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఎంపీలాడ్స్ నిధులపై ప్రధాని మోదీ, స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్‌కు లేఖ రాసినట్టు చెప్పారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలోని రామకృష్ణాపురంలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించి,,, అనంతరం వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు





ముఖ్యమంత్రిని ఏపీ జేఏసీ అమరావతి పక్షాన కలిసి సుమారు 10 లక్షల మంది ఉద్యోగుల సెప్టెంబర్ నెల జీతం నుండి ఒకరోజు బేసిక్ పే వరద బాధితులకు డొనేట్ చేస్తూ సమ్మతి లేఖను అందిస్తున్న వివిధ డిపార్ట్మెంట్ల రాష్ట్ర నాయకులు.. బొప్పరాజు, టీవీ ఫణి పేర్రాజు, కే.సంగీతరావు, సంసానీ శ్రీనివాసరావు, యస్.మల్లేశ్వరరావు, జనకుల శ్రీనివాసరావు, పి ఎస్ఎస్ఎన్ శాస్త్రి, డాక్టర్ డి.జైదీర్, పారె లక్ష్మి తదితరులు...

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com